وَقَالَ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا لَوْلَآ
اُنْزِلَ عَلَيْنَا الْمَلٰٓئِكَةُ اَوْ نَرٰى
رَبَّنَا ؕ لَقَدِ اسْتَكْبَرُوْا فِيْٓ اَنْفُسِهِمْ
وَعَتَوْ عُتُوًّا كَبِيْرًا ﴿٢١﴾

21. [(*)] మరియు మమ్మల్ని కలుసుకోవలసి ఉందని ఆశించని వారు ఇలా అన్నారు: "దైవదూతలు మా వద్దకు ఎందుకు పంపబడలేదు? లేదా మేము మా ప్రభువును ఎందుకు చూడలేము?" వాస్తవానికి వారు తమను తాము చాలా గొప్పవారిగా భావించారు మరియు వారు తల బిరుసుతనంలో చాలా మితిమీరిపోయారు.[11]

يَوْمَ يَرَوْنَ الْمَلٰٓئِكَةَ لَا بُشْرٰى
يَوْمَئِذٍ لِّلْمُجْرِمِيْنَ وَيَقُوْلُوْنَ
حِجْرًا مَّحْجُوْرًا ﴿٢٢﴾

22. ఏ రోజున [12] వారు దైవదూతలను చూస్తారో! ఆ రోజు అపరాధులకు ఎలాంటి శుభవార్తలు ఉండవు మరియు వారు (దైవదూతలు) ఇలా అంటారు: "మీకు శుభవార్తలన్నీ ఖచ్చితంగా నిషేధించబడ్డాయి."

وَقَدِمْنَآ اِلٰى مَا عَمِلُوْا مِنْ عَمَلٍ
فَجَعَلْنٰهُ هَبَآءً مَّنْثُوْرًا ﴿٢٣﴾

23. మరియు మేము, వారు (అవిశ్వాసులు) చేసిన కార్యాల వైపుకు మరలుతాము, తరువాత వాటిని సూక్ష్మ కణాలవలే (ధూళివలే) ఎగురవేస్తాము.[13]

اَصْحٰبُ الْجَنَّةِ يَوْمَئِذٍ خَيْرٌ
مُّسْتَقَرًّا وَّاَحْسَنُ مَقِيْلًا ﴿٢٤﴾

24. ఆ దినమున స్వర్గానికి అర్హులైన వారు మంచి నివాసంలో మరియు ఉత్తమ విశ్రాంతి స్థలంలో ఉంటారు.

وَيَوْمَ تَشَقَّقُ السَّمَآءُ بِالْغَمَامِ
وَنُزِّلَ الْمَلٰٓئِكَةُ تَنْزِيْلًا ﴿٢٥﴾

25. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఏ రోజున ఆకాశం మేఘాలతో సహా బ్రద్దలవుతుందో, మరియు దైవదూతలు వరుసగా దింపబడతారో![14]

---

11) అల్లాహ్ (సు.త.), **అగోచరాన్ని విశ్వసించే విషయంలో మానవులను పరీక్షిస్తున్నాడు**. ఒక వేళ వారి ముందుకు దైవదూతలు లేక అల్లాహ్ (సు.త.) స్వయంగా వచ్చి ప్రతి ఒక్కరితో తనను విశ్వసించండి అని చెప్పితే! ఈ పరీక్ష అవసరమే ఉండేది కాదు. అల్లాహ్ (సు.త.) మానవుల ఇచ్ఛ ప్రకారం కాక తన ఇష్టానుసారం ప్రవర్తిస్తాడు.

12) ఆ రోజు అంటే, మరణ దినం కానీ లేక పునరుత్థాన దినం కానీ కావచ్చు (ఇబ్నె-కసీ'ర్). ఆ రోజు సత్య-తిరస్కారుల పరిస్థితికి చూ. 8:50. విశ్వాసుల పరిస్థితికి చూ. 41:30-32.

13) **హబాఅన్'**: అంటే చిన్న సందులో నుండి ఇంటిలోకి వచ్చే సూర్యకిరణాలలో కనబడే **సూక్ష్మ కణాలు**. వాటిని చేతితో పట్టుకోవటం అసాధ్యం. సత్య-తిరస్కారుల కర్మలు, ఇక్కడ సూక్ష్మ కణాలతో పోల్చబడ్డాయి. అవి ఇతర ఆయాతులలో ఎండమావులతో, బూడిదతో లేక నున్నని బండతో పోల్చబడ్డాయి. చూ. 2:264, 14:18 మరియు 24:39.

14) చూడండి, 2:210.

اَلْمُلْكُ يَوْمَئِذِ ٍۨ الْحَقُّ لِلرَّحْمٰنِ ؕ وَكَانَ يَوْمًا عَلَى الْكٰفِرِيْنَ عَسِيْرًا ﴿26﴾

26. ఆ రోజు వాస్తవమైన విశ్వసామ్రాజ్యాధిపత్యం కేవలం ఆ అనంత కరుణామయునిదే! సత్య-తిరస్కారులకు ఆ దినం ఎంతో కఠినమైనదిగా ఉంటుంది.

وَيَوْمَ يَعَضُّ الظَّالِمُ عَلٰى يَدَيْهِ يَقُوْلُ يٰلَيْتَنِي اتَّخَذْتُ مَعَ الرَّسُوْلِ سَبِيْلًا ﴿27﴾

27. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆ దినమున దుర్మార్గుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు: "అయ్యో! నేను సందేశహరుని మార్గం అనుసరిస్తే, ఎంత బాగుండేది!

يٰوَيْلَتٰى لَيْتَنِيْ لَمْ اَتَّخِذْ فُلَانًا خَلِيْلًا ﴿28﴾

28. "అయ్యో నా దౌర్భాగ్యం! నేను ఫలానా వానిని స్నేహితునిగా చేసుకోకుండా వుంటే ఎంత బాగుండేది! [15]

لَقَدْ اَضَلَّنِيْ عَنِ الذِّكْرِ بَعْدَ اِذْ جَآءَنِيْ ؕ وَكَانَ الشَّيْطٰنُ لِلْاِنْسَانِ خَذُوْلًا ﴿29﴾

29. "వాస్తవానికి అతడే, హితబోధ (ఖుర్ఆన్) నా వద్దకు వచ్చిన తరువాత కూడా, నన్ను దాని నుండి తప్పించాడు! వాస్తవానికి *షై'తాన్* మానవుని యెడల నమ్మకద్రోహి." [16]

وَقَالَ الرَّسُوْلُ يٰرَبِّ اِنَّ قَوْمِي اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ مَهْجُوْرًا ﴿30﴾

30. అప్పుడు సందేశహరుడు ఇలా అంటాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నా జాతివారు ఈ ఖుర్ఆన్ ను పూర్తిగా వదలి పెట్టారు." [17]

وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا مِّنَ الْمُجْرِمِيْنَ ؕ وَكَفٰى بِرَبِّكَ هَادِيًا وَّنَصِيْرًا ﴿31﴾

31. మరియు ఈ విధంగా మేము అపరాధుల నుండి ప్రతి ప్రవక్తకూ శత్రువులను నియమించాము. [18] మరియు నీ ప్రభువే, నీకు

---

15) దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే మంచివారి సాంగత్యంలో మానవుడు మంచివాడౌతాడు, మరియు దుష్టుల సాంగత్యంలో దుష్టుడౌతాడు. (ముస్లిం).

16) చూడండి, 15:17 మరియు 14:22.

17) **హిజ్రున్:** ఆటంకపరచటం, నిషేధించటం, ఆపటం మొదలైనవి. ముష్రికులు ఖుర్ఆన్ వినిపించేటప్పుడు, గొడవచేసేవారు ఇదే *హిజ్రున్.* ఖుర్ఆన్‌ను విశ్వసించకుండటం, దానిని అనుసరించకుండటం, అది నిషేధించిన దానిని విడువకుండటం మొదలైనవి కూడా ఈ అర్థంలోకి వస్తాయి.

18) ఇలాంటి *ఆయత్‌*కు చూడండి, 6:112.

మార్గదర్శకుడిగా మరియు సహాయకుడిగా చాలు!

32. మరియు సత్య-తిరస్కారులు అంటారు: "ఇతని (ము'హమ్మద్) మీద ఈ ఖుర్ఆన్ పూర్తిగా ఒకేసారి ఎందుకు అవతరింపజేయబడలేదు?" మేము (ఈ ఖుర్ఆన్ ను) ఈ విధంగా (భాగాలుగా పంపింది) నీ హృదయాన్ని దృఢపరచడానికి. మరియు మేము దీనిని క్రమక్రమంగా అవతరింప జేశాము. [19]

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَا نُزِّلَ عَلَيْهِ الْقُرْاٰنُ جُمْلَةً وَّاحِدَةً ۚ كَذٰلِكَ ۚ لِنُثَبِّتَ بِهٖ فُؤَادَكَ وَرَتَّلْنٰهُ تَرْتِيْلًا ﴿32﴾

33. మరియు వారు నీ వద్దకు (నిన్ను వ్యతిరేకించడానికి) ఎలాంటి ఉపమానాన్ని తెచ్చినా! మేము నీకు దానికి సరైన జవాబు మరియు ఉత్తమమైన వ్యాఖ్యానం ఇవ్వకుండా ఉండము. [20]

وَلَا يَاْتُوْنَكَ بِمَثَلٍ اِلَّا جِئْنٰكَ بِالْحَقِّ وَاَحْسَنَ تَفْسِيْرًا ﴿33﴾

34. ఎవరైతే, వారి ముఖాల మీద (బోర్లా పడవేయబడి) లాగుతూ నరకంలో కూడబెట్టబడతారో, అలాంటి వారు ఎంతో దుస్థితిలో మరియు మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నవారు.[21]

اَلَّذِيْنَ يُحْشَرُوْنَ عَلٰى وُجُوْهِهِمْ اِلٰى جَهَنَّمَ ۙ اُولٰٓئِكَ شَرٌّ مَّكَانًا وَّاَضَلُّ سَبِيْلًا ﴿34﴾

35. మరియు నిశ్చయంగా, మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము మరియు అతని సోదరుడైన హారూన్‌ను అతనికి సహాయకునిగా చేశాము. [22]

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَجَعَلْنَا مَعَهٗٓ اَخَاهُ هٰرُوْنَ وَزِيْرًا ﴿35﴾

---

19) అల్లాహ్ (సు.త.) అంటున్నాడు: "మేము (అల్లాహ్) ఈ ఖుర్ఆన్‌ను **23** సంవత్సరాలలో క్రమక్రమంగా అవతరింపజేశాము." ఇంకా చూడండి, 17:106, 73:4.

20) సత్య-తిరస్కారులు దైవప్రవక్త ('స'అ.స.)ను వ్యతిరేకించడానికి, ఎలాంటి ఉపమానాలు తెచ్చినా వాటికి తగిన సమాధానాలు ఇవ్వటానికి మేము (అల్లాహ్) క్రమక్రమంగా ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము.

21) అంటే సత్య-తిరస్కారుడు ఎన్ని సత్కార్యాలు చేసినా అవి పరలోకంలో ఎండమావులుగా అదృశ్యమైపోతాయి. అంటే అతనికి వాటి నుండి ఎలాంటి పుణ్యఫలితం లభించదు. అతడు నరకంలో చేరిపోతాడు.

22) చూడండి, 20:29.

36. వారిద్దరితో మేము ఇలా అన్నాము: "మీరిద్దరూ మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన జాతి వారి వద్దకు వెళ్ళండి." తరువాత మేము (ఆ జాతి) వారిని పూర్తిగా నాశనం చేశాము.

فَقُلْنَا اذْهَبَآ اِلَى الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۭ فَدَمَّرْنٰهُمْ تَدْمِيْرًا ۝36

37. ఇక నూ'హ్ జాతివారు. ఎప్పుడైతే వారు ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించారో, మేము వారిని ముంచివేసి, సర్వ జనులకు వారిని ఒక సూచనగా చేశాము. మరియు దుర్మార్గుల కొరకు మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَقَوْمَ نُوْحٍ لَّمَّا كَذَّبُوا الرُّسُلَ اَغْرَقْنٰهُمْ وَجَعَلْنٰهُمْ لِلنَّاسِ اٰيَةً ۭ وَاَعْتَدْنَا لِلظّٰلِمِيْنَ عَذَابًا اَلِيْمًا ۝37

38. మరియు ఇదేవిధంగా 'ఆద్ మరియు స'మూద్ మరియు *అర్-రస్స్*[23] (బావి) ప్రజలను మరియు వారి మధ్య ఎన్నో తరాల వారిని[24] (నాశనం చేశాము).

وَّعَادًا وَّثَمُوْدَاۡ وَاَصْحٰبَ الرَّسِّ وَقُرُوْنًاۢ بَيْنَ ذٰلِكَ كَثِيْرًا ۝38

39. మరియు వారిలో ప్రతి ఒక్కరినీ మేము దృష్టాంతాలను ఇచ్చి నచ్చజెప్పాము. చివరకు ప్రతి ఒక్కరినీ పూర్తిగా నిర్మూలించాము.[25]

وَكُلًّا ضَرَبْنَا لَهُ الْاَمْثَالَ ۡ وَكُلًّا تَبَّرْنَا تَتْبِيْرًا ۝39

40. మరియు దారుణమైన (రాళ్ళ) వర్షం కురిపించబడిన (లూ'త్) నగరం మీద నుండి, వాస్తవానికి వారు (అవిశ్వాసులు) ప్రయాణం చేసి ఉంటారు. ఏమీ? వారు దానిని (దాని స్థితిని) చూడటం లేదా? వాస్తవానికి, వారు తిరిగి బ్రతికించి లేపబడతారని నమ్మలేదు.[26]

وَلَقَدْ اَتَوْا عَلَى الْقَرْيَةِ الَّتِيْٓ اُمْطِرَتْ مَطَرَ السَّوْءِ ۭ اَفَلَمْ يَكُوْنُوْا يَرَوْنَهَا ۚ بَلْ كَانُوْا لَا يَرْجُوْنَ نُشُوْرًا ۝40

41. (ఓ ము'హమ్మద్!) వారు నిన్ను చూసినప్పుడల్లా నిన్ను పరిహాసానికి గురి

وَاِذَا رَاَوْكَ اِنْ يَّتَّخِذُوْنَكَ اِلَّا

---

23) **రస్సున్:** అంటే బావి. ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ, వీరే *అ'స్ హాబ్ అల్-ఉ'ఖ్దూద్* అని అన్నారు. చూడండి, 85:4 (ఇబ్నె- కసీ'ర్).

24) **ఖర్నున్:** అంటే ఒక యుగానికి లేక ఒక తరానికి చెందిన ప్రజలు. ప్రతి ప్రవక్త సమాజాన్ని ఒక *ఖర్న్*కు చెందినది అని అనవచ్చు. (ఇబ్నె- కసీ'ర్).

25) చూడండి, 17:89.

26) చూడండి, 11:82.

هُزُوًا ؕ اَهٰذَا الَّذِیۡ بَعَثَ اللّٰهُ رَسُوۡلًا ﴿۴۱﴾

చేస్తూ ఇలా అంటారు: "ఏమీ? ఇతనినేనా, అల్లాహ్ తన సందేశహరునిగా చేసి పంపింది?

اِنۡ كَادَ لَيُضِلُّنَا عَنۡ اٰلِهَتِنَا لَوۡلَاۤ اَنۡ صَبَرۡنَا عَلَيۡهَا ؕ وَسَوۡفَ يَعۡلَمُوۡنَ حِيۡنَ يَرَوۡنَ الۡعَذَابَ مَنۡ اَضَلُّ سَبِيۡلًا ﴿۴۲﴾

42. "మేము వాటి పట్ల (మా దేవతల పట్ల) (దృఢ విశ్వాసంమీద) స్థిరంగా ఉండకపోతే, ఇతను మమ్మల్ని మా దేవతల నుండి తప్పించి దూరంచేసే వాడే!" మరియు త్వరలోనే వారు మా శిక్షను చూసినప్పుడు ఎవరు మార్గం తప్పి ఉన్నారో తెలుసు కుంటారు. [27]

اَرَءَيۡتَ مَنِ اتَّخَذَ اِلٰهَهٗ هَوٰٮهُ ؕ اَفَاَنۡتَ تَكُوۡنُ عَلَيۡهِ وَكِيۡلًا ﴿۴۳﴾

43. (ఓ ప్రవక్తా!) ఎవడు తన మనోవాంఛలను తనకు దైవంగా చేసుకొని ఉన్నాడో, అలాంటి వానిని నీవు చూశావా? నీవు అలాంటి వానికి రక్షకుడవు (కార్య సాధకుడవు) కాగలవా?

اَمۡ تَحۡسَبُ اَنَّ اَكۡثَرَهُمۡ يَسۡمَعُوۡنَ اَوۡ يَعۡقِلُوۡنَ ؕ اِنۡ هُمۡ اِلَّا كَالۡاَنۡعَامِ بَلۡ هُمۡ اَضَلُّ سَبِيۡلًا ﴿۴۴﴾

44. లేక వారిలోని చాలా మంది వింటారని లేదా అర్థం చేసుకుంటారని నీవు భావిస్తు న్నావా? అసలు వారు పశువుల వంటి వారు. కాదు కాదు! వారు వాటి కంటే ఎక్కువ దారి తప్పిన వారు.

اَلَمۡ تَرَ اِلٰى رَبِّكَ كَيۡفَ مَدَّ الظِّلَّ ۚ وَلَوۡ شَآءَ لَجَعَلَهٗ سَاكِنًا ۚ ثُمَّ جَعَلۡنَا الشَّمۡسَ عَلَيۡهِ دَلِيۡلًا ﴿۴۵﴾

45. ఏమీ? నీవు చూడటంలేదా? నీ ప్రభువు! ఏ విధంగా నీడను పొడిగిస్తాడో? ఒకవేళ ఆయన కోరితే, దానిని నిలిపివేసి ఉండేవాడు, కాని మేము సూర్యుణ్ణి దానికి మార్గదర్శిగా చేశాము.

ثُمَّ قَبَضۡنٰهُ اِلَيۡنَا قَبۡضًا يَّسِيۡرًا ﴿۴۶﴾

46. తరువాత మేము దానిని (ఆ నీడను) క్రమక్రమంగా మావైపునకు లాక్కున్నాము.

وَهُوَ الَّذِىۡ جَعَلَ لَـكُمُ الَّيۡلَ لِبَاسًا وَّالنَّوۡمَ سُبَاتًا وَّجَعَلَ النَّهَارَ نُشُوۡرًا ﴿۴۷﴾

47. మరియు ఆయన (అల్లాహ్)యే మీ కొరకు రాత్రిని వస్త్రంగానూ (తెరగానూ), నిద్రను విశ్రాంతిగానూ మరియు పగటిని తిరిగి బ్రతికించి లేపబడే (జీవనోపాధి) సమయం గానూ చేశాడు.

---

27) చూడండి, 21:36.

48. మరియు ఆయన (అల్లాహ్) యే తన కారుణ్యానికి (వర్షానికి) ముందు గాలులను శుభవార్తలుగా పంపేవాడు. మరియు మేమే ఆకాశం నుండి నిర్మలమైన నీటిని కురిపించే వారము.

وَهُوَ الَّذِيْٓ اَرْسَلَ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ۚ وَاَنْزَلْنَا مِنَ السَّمَآءِ مَآءً طَهُوْرًا ﴿48﴾

49. దాని ద్వారా ఒక మృత ప్రదేశానికి ప్రాణం పోయటానికి మరియు దానిని (నీటిని) మేము సృష్టించిన ఎన్నో పశువులకు మరియు మానవులకు త్రాగటానికి!

لِّنُحْيِۦَ بِهٖ بَلْدَةً مَّيْتًا وَّنُسْقِيَهٗ مِمَّا خَلَقْنَآ اَنْعَامًا وَّاَنَاسِيَّ كَثِيْرًا ﴿49﴾

50. మరియు వాస్తవానికి, మేము దానిని (నీటిని) వారి మధ్య పంచాము, వారు (మా అనుగ్రహాన్ని) జ్ఞాపకముంచుకోవాలని. కాని మానవులలో చాలా మంది దీనిని తిరస్కరించి కృతఘ్నులవుతున్నారు. [28]

وَلَقَدْ صَرَّفْنٰهُ بَيْنَهُمْ لِيَذَّكَّرُوْا ۖ فَاَبٰٓى اَكْثَرُ النَّاسِ اِلَّا كُفُوْرًا ﴿50﴾

51. మరియు మేము తలుచుకుంటే, ప్రతి నగరానికొక హెచ్చరిక చేసేవానిని (ప్రవక్తను) పంపి ఉండేవారము.

وَلَوْ شِئْنَا لَبَعَثْنَا فِيْ كُلِّ قَرْيَةٍ نَّذِيْرًا ۖ ﴿51﴾

52. కావున నీవు సత్య-తిరస్కారుల అభిప్రాయాన్ని లక్ష్యపెట్టకు మరియు దీని (ఈ ఖుర్ఆన్) సహాయంతో, (వారికి హితబోధ చేయటానికి) గట్టిగా పాటుపడు. (1/8)

فَلَا تُطِعِ الْكٰفِرِيْنَ وَجَاهِدْهُمْ بِهٖ جِهَادًا كَبِيْرًا ﴿52﴾

53. * మరియు రెండు సముద్రాలను కలిపి ఉంచిన వాడు ఆయనే! ఒకటేమో రుచికర మైనది, దాహం తీర్చునది, మరొకటేమో ఉప్పు గనూ, చేదుగనూ ఉన్నది మరియు ఆయన ఆ రెండింటి మధ్య ఒక అడ్డుతెరను – అవి కలిసిపోకుండా – అవరోధంగా ఏర్పరచాడు.[29]

وَهُوَ الَّذِيْ مَرَجَ الْبَحْرَيْنِ هٰذَا عَذْبٌ فُرَاتٌ وَّهٰذَا مِلْحٌ اُجَاجٌ ۚ وَجَعَلَ بَيْنَهُمَا بَرْزَخًا وَّحِجْرًا مَّحْجُوْرًا ﴿53﴾

---

28) పైది నోబుల్ ఖుర్ఆన్ తాత్పర్యం. ఈ ఆయతు తాత్పర్యం ఈ విధంగా కూడా ఇవ్వ బడింది: "వాస్తవానికి – వారు (ప్రజలు) గుణపాఠము నేర్చుకునేందుకు – మేము దీనిని వారిమధ్య పలువిధాలుగా విశదీకరించాము. అయినా చాలామంది అవిశ్వాసం, కృతఘ్నతలు తప్ప మరొకవైఖరి అవలంబించడానికి తిరస్కరిస్తున్నారు.'' (జూనాగఢీ).

29) బావుల, నదుల, సరోవరాల మరియు సముద్రాల నీరు.

وَهُوَ الَّذِیْ خَلَقَ مِنَ الْمَآءِ بَشَرًا فَجَعَلَهٗ نَسَبًا وَّصِهْرًا ؕ وَكَانَ رَبُّكَ قَدِیْرًا ﴿54﴾

54. మరియు **ఆయనే నీటితో మానవుణ్ణి సృష్టించాడు.** [30] తరువాత అతనికి తన వంశ బంధుత్వాన్ని మరియు వివాహ బంధుత్వాన్ని ఏర్పరచాడు. మరియు వాస్తవానికి నీ ప్రభువు (ప్రతిదీ చేయగల) సామర్థ్యము (శక్తి) గలవాడు.

وَیَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا یَنْفَعُهُمْ وَلَا یَضُرُّهُمْ ؕ وَكَانَ الْكَافِرُ عَلٰی رَبِّهٖ ظَهِیْرًا ﴿55﴾

55. మరియు వారు అల్లాహ్‌ను వదలి తమకు లాభం గానీ, నష్టం గానీ, చేకూర్చలేని వారిని ఆరాధిస్తున్నారు. మరియు సత్య తిరస్కారుడు తన ప్రభువుకు విరుద్ధంగా (షై'తానుకు) తోడ్పడేవాడు.

وَمَاۤ اَرْسَلْنٰكَ اِلَّا مُبَشِّرًا وَّنَذِیْرًا ﴿56﴾

56. మరియు (ఓ ప్రవక్తా!) మేము నిన్ను శుభవార్తాహరునిగా, మరియు హెచ్చరించే వానిగా మాత్రమే పంపాము.

قُلْ مَاۤ اَسْـَٔلُكُمْ عَلَیْهِ مِنْ اَجْرٍ اِلَّا مَنْ شَآءَ اَنْ یَّتَّخِذَ اِلٰی رَبِّهٖ سَبِیْلًا ﴿57﴾

57. కావున నీవు వారితో అను: "నేను దీనికై (ఈ ప్రచారానికై) మిమ్మల్ని ఎలాంటి ప్రతిఫలము అడగటం లేదు. కాని తన ప్రభువు మార్గాన్ని అవలంబించదలచిన వ్యక్తి (అవలంబించవచ్చు)!"

وَتَوَكَّلْ عَلَی الْحَیِّ الَّذِیْ لَا یَمُوْتُ وَسَبِّحْ بِحَمْدِهٖ ؕ وَكَفٰی بِهٖ بِذُنُوْبِ عِبَادِهٖ خَبِیْرًا ﴿58﴾

58. కావున ఎన్నడూ మరణించని, ఆ సజీవుని (నిత్యుని) పైననే ఆధారపడి ఉండు మరియు ఆయన స్తోత్రంతో పాటు ఆయన పవిత్రతను కొనియాడు. తన దాసుల పాపాలను ఎరుగుటకు ఆయనే చాలు.

اِلَّذِیْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَیْنَهُمَا فِیْ سِتَّةِ اَیَّامٍ ثُمَّ اسْتَوٰی عَلَی الْعَرْشِ ۚ اَلرَّحْمٰنُ فَسْـَٔلْ بِهٖ خَبِیْرًا ﴿59﴾

59. ఆయనే ఆకాశాలను మరియు భూమిని మరియు వాటి మధ్య ఉన్న సమస్తాన్ని ఆరు దినములలో (అయ్యాములలో) సృష్టించి తరువాత సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు. [31] ఆయన అనంత కరుణామయుడు, ఆయన ఘనతను గురించి ఎరిగిన వాడిని అడుగు.

---

30) చూడండి, 21:30 మరియు 24:45.

31) చూడండి, 7:54, 9:129, 10:9, 13:2.

وَإِذَا قِيلَ لَهُمُ اسْجُدُوا لِلرَّحْمَٰنِ قَالُوا وَمَا الرَّحْمَٰنُ أَنَسْجُدُ لِمَا تَأْمُرُنَا وَزَادَهُمْ نُفُورًا ۩ ﴿٦٠﴾

60. మరియు వారితో: "ఆ అనంత కరుణా మయునికి సాష్టాంగం (సజ్దా) చేయండి." అని అన్నప్పుడల్లా, వారంటారు: "ఆ అనంత కరుణామయుడెవడు? నీవు ఆజ్ఞాపించిన వానికి మేము సాష్టాంగం చేయాలా?" మరియు అది (నీ పిలుపు) వారి వ్యతిరేకతను మరింత అధికమే చేసింది. [32] (సజ్దా-8)

تَبَارَكَ الَّذِي جَعَلَ فِي السَّمَاءِ بُرُوجًا وَجَعَلَ فِيهَا سِرَاجًا وَقَمَرًا مُّنِيرًا ﴿٦١﴾

61. ఆకాశంలో నక్షత్రరాసులను[33] (*బురూజు లను*) నిర్మించి అందులో ఒక (ప్రకాశించే) సూర్యుణ్ణి [34] మరియు వెలుగునిచ్చే (ప్రతిబింబింపజేసే) చంద్రుణ్ణి నియమించిన ఆయన (అల్లాహ్) శుభదాయకుడు.

وَهُوَ الَّذِي جَعَلَ اللَّيْلَ وَالنَّهَارَ خِلْفَةً لِّمَنْ أَرَادَ أَن يَذَّكَّرَ أَوْ أَرَادَ شُكُورًا ﴿٦٢﴾

62. మరియు ఆయనే, రేయింబవళ్ళను ఒక దాని వెంట ఒకటి అనుక్రమంగా వచ్చేటట్లు చేసేవాడు, ఇవన్నీ గమనించ గోరిన వారి కొరకు లేదా కృతజ్ఞత చూపగోరిన వారికొరకు ఉన్నాయి.

وَعِبَادُ الرَّحْمَٰنِ الَّذِينَ يَمْشُونَ عَلَى الْأَرْضِ هَوْنًا وَإِذَا خَاطَبَهُمُ الْجَاهِلُونَ قَالُوا سَلَامًا ﴿٦٣﴾

63. మరియు వారే, అనంత కరుణామయుని దాసులు, ఎవరైతే భూమి మీద నమ్రతతో నడుస్తారో! మరియు మూర్ఖులు వారిని పలుకరించినప్పుడు: "మీకు సలాం!"[35] అని అంటారో!

وَالَّذِينَ يَبِيتُونَ لِرَبِّهِمْ سُجَّدًا وَقِيَامًا ﴿٦٤﴾

64. మరియు ఎవరైతే తమ ప్రభువు సన్నిధిలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ మరియు (నమాజ్ లో) నిలబడుతూ రాత్రులు గడుపుతారో!

---

32) 'హుదైబియహ్' ఒప్పందాన్ని: '*బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్*'తో, వ్రాయటం మొదలు పెడ్తే దానికి ముష్రిక్ ఖురైషీ రాయబారి అయిన **సుహైల్ బిన్ అమ్ర్** మేము *రహ్మాన్, రహీం*లను ఎరుగము: "*బి ఇస్మిక అల్లాహుమ్మ*' అని మొదలు పెట్టండి." అని అంటాడు. (*సీరత్ ఇబ్నె 'హిషామ్*). చూడండి, 17:110,13:30.

33) *బురూజున్:* మొట్టమొదటి వ్యాఖ్యాతలు *బురూజున్*, అంటే పెద్ద పెద్ద నక్షత్ర సముదాయా లన్నారు. తరువాత కాలపు వ్యాఖ్యాతలు పన్నెండు నక్షత్రరాసులు (సముదాయాలు) – మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహ, కన్య, తుల, వృశ్చిక, ధనస్సు, మకరం, కుంభం, మీనం – అనేవి అన్నారు. (అయిసర్ అత్తఫాసీర్) చూ. 15:16.

34) చూడండి,10:5 ప్రకాశించే సూర్యుడు. సూర్యుని వెలుగును ప్రతిబింబింపజేసే చంద్రుడు.

35) చూడండి, 28:55, 43:89.

65. మరియు ఎవరైతే: "ఓ మా ప్రభూ! మా నుండి నరకపు శిక్షను తొలగించు. నిశ్చయంగా, దాని శిక్ష ఎడతెగని పీడన." అని అంటారో! [36]

وَالَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ جَهَنَّمَ ۖ اِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ﴿٦٥﴾

66. నిశ్చయంగా, అది అతిచెడ్డ ఆశ్రయం మరియు నివాసస్థలం.

اِنَّهَا سَآءَتْ مُسْتَقَرًّا وَّمُقَامًا ﴿٦٦﴾

67. మరియు ఎవరైతే, ఖర్చు చేసేటప్పుడు అనవసర ఖర్చుగానీ లేక లోభత్వం గానీ చేయకుండా, ఈ రెండింటి మధ్య మితంగా ఉంటారో;

وَالَّذِيْنَ اِذَآ اَنْفَقُوْا لَمْ يُسْرِفُوْا وَلَمْ يَقْتُرُوْا وَكَانَ بَيْنَ ذٰلِكَ قَوَامًا ﴿٦٧﴾

68. మరియు ఎవరైతే అల్లాహ్‌తో పాటు ఇతర దైవాలను ఆరాధించరో! మరియు అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడా న్యాయానికి తప్ప చంపరో![37] మరియు వ్యభిచారానికి పాల్పడరో![38] మరియు ఈ విధంగా చేసేవాడు దాని (పాప) ఫలితాన్ని తప్పక పొందుతాడు.

وَالَّذِيْنَ لَا يَدْعُوْنَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ وَلَا يَقْتُلُوْنَ النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالْحَقِّ وَلَا يَزْنُوْنَ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ يَلْقَ اَثَامًا ﴿٦٨﴾

---

36) వారే అనంతకరుణామయునికి ప్రియులైన వారు ఎవరైతే *నమా'జ్* చేస్తారో, విధిదానం ('జకాత్) ఇస్తారో, సత్కార్యాలు చేస్తారో మరియు తమ ప్రభువును రేయింబవళ్ళు నరకపు శిక్ష నుండి తొలగించమని ప్రార్థిస్తారో! అంటే అల్లాహ్ (సు.త.) ఆరాధనచేస్తూ ఆయన ఆజ్ఞను శిరసావహిస్తూ ఉండి కూడా, దానికై గర్వితులు కారో మరియు సదా తమ ప్రభువు శిక్ష నుండి భీతిపరులై ఉంటారో, అలాంటి వారు! ఇంకా చూడండి, 23:60.

37) న్యాయానికి చంపే పరిస్థితులు మూడు: (i) *ఇస్లాం* స్వీకరించిన తరువాత మరల సత్య-తిరస్కారి అవటం, (ii) పెండ్లి అయిన వాడు వ్యభిచారం చేయటం, (iii) ఎవరినైనా చంపటం.

38) ఒకడు దైవప్రవక్త ('స'అ.స.)తో ప్రశ్నించాడు: 'అన్నిటి కంటే మహాపాపం ఏమిటి?' అతను ('స'అ.స.) జవాబిచ్చారు: 'అల్లాహ్ (సు.త.)కు ఎవరినైనా సాటికల్పించటం (**షిర్క్**). ఎందు కంటే ఆయనయే నిన్ను సృష్టించాడు.' అతడన్నాడు: 'దాని తరువాత ఏపాపం పెద్దది?' దైవ ప్రవక్త ('స'అ.స.) అన్నారు: 'తన **సంతానాన్ని** జీవనోపాధికి భయపడి చంపటం.' అతడు మళ్ళీ అడిగాడు ఆ తరువాత అతను జవాబిచ్చారు: 'తన **పొరుగు** వాని భార్యతో వ్యభిచారం చేయటం!' ఆ తరువాత దైవప్రవక్త ('స'అ.స.) అన్నారు: 'ఈ మూడు విషయాలు ఈ *ఆయత్*‌తో విశదీకరించబడుతున్నాయి.' అని ఈ *ఆయత్*‌ను చదివారు ('స. బు'ఖారీ, ముస్లిం).

يُّضٰعَفْ لَهُ الْعَذَابُ يَوْمَ الْقِيٰمَةِ
وَيَخْلُدْ فِيْهٖ مُهَانًا ﴿٦٩﴾

69. పునరుత్థాన దినం నాడు, అతనికి రెట్టింపు శిక్ష విధించబడుతుంది మరియు అతడు అందులోనే అవమానంతో శాశ్వతంగా పడిఉంటాడు.

اِلَّا مَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ عَمَلًا
صَالِحًا فَاُولٰٓئِكَ يُبَدِّلُ اللّٰهُ
سَيِّاٰتِهِمْ حَسَنٰتٍ ۗ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ﴿٧٠﴾

70. కాని, ఇక ఎవరైతే (తాము చేసిన పాపాలకు) పశ్చాత్తాపపడి, విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! **అలాంటి వారి పాపాలను అల్లాహ్ పుణ్యాలుగా మార్చుతాడు.** [39] మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَمَنْ تَابَ وَعَمِلَ صَالِحًا فَاِنَّهٗ
يَتُوْبُ اِلَى اللّٰهِ مَتَابًا ﴿٧١﴾

71. మరియు ఎవడైతే, పశ్చాత్తాపపడి సత్కార్యాలు చేస్తాడో! నిశ్చయంగా అలాంటి వాడు హృదయపూర్వకమైన పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలి వచ్చిన వాడవుతాడు!

وَالَّذِيْنَ لَا يَشْهَدُوْنَ الزُّوْرَ ۙ وَاِذَا
مَرُّوْا بِاللَّغْوِ مَرُّوْا كِرَامًا ﴿٧٢﴾

72. మరియు ఎవరైతే, అబద్ధమైన సాక్ష్యం ఇవ్వరో! మరియు వ్యర్థమైన పనుల వైపు నుండి పోవటం జరిగితే, సంస్కారవంతులుగా అక్కడి నుండి దాటిపోతారో! [40]

وَالَّذِيْنَ اِذَا ذُكِّرُوْا بِاٰيٰتِ رَبِّهِمْ لَمْ
يَخِرُّوْا عَلَيْهَا صُمًّا وَّعُمْيَانًا ﴿٧٣﴾

73. మరియు ఎవరైతే, తమ ప్రభువు సూచన (*ఆయాత్*)ల హితబోధ చేసినపుడు, వారు దానికి చెవిటివారిగా మరియు గ్రుడ్డి వారిగా ఉండిపోరో!

وَالَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَا هَبْ لَنَا مِنْ
اَزْوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعْيُنٍ
وَّاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ اِمَامًا ﴿٧٤﴾

74. మరియు ఎవరైతే, ఇలా ప్రార్థిస్తారో: "ఓ మా ప్రభూ! మా సహవాసుల (*అ'జ్వాజ్*ల) మరియు సంతానం ద్వారా కంటి చలువను ప్రసాదించు. మరియు మమ్మల్ని దైవభీతి గలవారికి నాయకులుగా (*ఇమాములుగా*) చేయి."

---

39) ఎంత పెద్దపాపం చేసినా మరణానికి ముందు దానికై సహృదయంతో పశ్చాత్తపపడితే అల్లాహ్ (సు.త.) క్షమించవచ్చు, ఒక్క *షిర్క్* తప్ప! చూడండి, **4:93** అతడు క్షమాపణ వేడుకొననిదే మరణిస్తే నరకం తప్పదు. ('స. ముస్లిం).

40) *ల'గ్వున్:* అంటే ఆపని దేనికైతే షరీయత్లో ఎలాంటి స్థానం లేదో! ఇటువంటి చేష్టలు మరియు మాటలు జరిగేటప్పుడు, వారు అక్కడినుండి మెల్లగా దాటిపోతారు.

أُولَٰٓئِكَ يُجۡزَوۡنَ ٱلۡغُرۡفَةَ بِمَا صَبَرُواْ وَيُلَقَّوۡنَ فِيهَا تَحِيَّةٗ وَسَلَٰمًا ﴿٧٥﴾

75. ఇలాంటి వారే తమ సహనశీలతకు ప్రతిఫలంగా (స్వర్గంలో) ఉన్నత స్థానాన్ని పొందేవారు. అక్కడ వారికి గౌరవమైన స్వాగతం మరియు శాంతి లభిస్తాయి.

خَٰلِدِينَ فِيهَاۚ حَسُنَتۡ مُسۡتَقَرّٗا وَمُقَامٗا ﴿٧٦﴾

76. వారందు శాశ్వతంగా ఉంటారు. అది ఎంత మంచి నివాసం మరియు ఎంత మంచి స్థలం.

قُلۡ مَا يَعۡبَؤُاْ بِكُمۡ رَبِّي لَوۡلَا دُعَآؤُكُمۡۖ فَقَدۡ كَذَّبۡتُمۡ فَسَوۡفَ يَكُونُ لِزَامَۢا ﴿٧٧﴾

77. (ఓ ప్రవక్తా! అవిశ్వాసులతో) ఇలా అను: "ఒకవేళ మీరు ఆరాధించకపోతే నా ప్రభువు మిమ్మల్ని ఏ మాత్రం లక్ష్యపెట్టేవాడు కాదు. కాని వాస్తవానికి, మీరు (ఆయనను) ధిక్కరించారు కావున త్వరలోనే ఆయన శిక్ష మీ పై అనివార్యం కాగలదు." [41] (1/4)

*****

41) పైది జూనాగఢీ గారి తాత్పర్యము. దీని తాత్పర్యం ఈ విధంగా కూడా ఇవ్వబడింది: "(ఓ ప్రవక్తా! విశ్వాసులతో) ఇలా అను: 'మీరు ఆయనను ప్రార్థిస్తున్నారు, కాబట్టి నా ప్రభువు మిమ్మల్ని లక్ష్యపెడుతున్నాడు.' (అవిశ్వాసులతో అను): 'వాస్తవానికి, మీరు (అల్లాహ్ సందేశాలను) తిరస్కరించారు, కావున త్వరలోనే ఆయన శిక్ష మీపై అనివార్యం కాగలదు.' "

***

26. సూరహ్ అష్-షు'అరా'

سُورَةُ الشُّعَرَاءِ

అష్-షు'అరాఉ': **కవులు**. ఈ *సూరహ్* పేరు **224 ఆయత్** నుండి తీసుకోబడింది. ఇందులో **227** *ఆయాతులు* ఉన్నాయి. ఈ *సూరహ్* దైవప్రవక్త ('స'అ.స.) యొక్క మదీనహ్ ప్రస్థానానికి 6-7 సంవత్సరాలకు ముందు **మక్కహ్‌**లో అవతరింపజేయ బడింది. కవులు కేవలం ఊహాగానాలే చేస్తారు. వారు తాము పలికే మాటలను ఆచరించరు. కాని దైవప్రవక్తలు ('అలైహిమ్. స.) తమ మాటలను ఆచరణలోపెట్టి చూపుతారు. మార్గదర్శకత్వం చేస్తారు. వారు సత్యమే పలుకుతారు. దైవప్రవక్తలు ('అలైహిమ్.స.) అందరూ ఒకే విధమైన సందేశం తెచ్చారు. వారందరూ ఆరాధనను కేవలం అల్లాహ్ (సు.త.)కు మాత్రమే ప్రత్యేకించుకొని, అల్లాహ్ (సు.త.)కు విధేయులై ఉండాలని (ఇస్లాం) మరియు ఆయనకు భాగస్వాములను కల్పించటం, ఎన్నడూ క్షమించబడని పాప మని బోధించారు. ఈ *సూరహ్* నుండి క్రొత్త విధమైన **3 (26-28)***'తా-సీన్-మీమ్* - *సూరాహ్‌లు* వస్తున్నాయి. వాటిలో దైవప్రవక్తల ద్వారా పంపబడిన దివ్య జ్యోతి మరియు దానికి వారి కాలపు ప్రజల ప్రక్రియలు వివరించ బడ్డాయి. ఇందులో మూసా, ఇబ్రాహీమ్, నూ'హ్, హూద్, 'సాలి'హ్, లూ'త్ మరియు షు'ఐబ్ ('అలైహిమ్ అస్సలాముల) విషయాలు కూడా ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

1. * *'తా-సీన్-మీమ్.*

طٰسٓمّٓ ①

2. ఇవి స్పష్టమైన గ్రంథ వచనాలు (*ఆయాతులు*).

تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ الۡمُبِيۡنِ ②

3. (ఓ ము'హమ్మద్) వారు విశ్వసించలేదనే బాధతో నీవు నీ ప్రాణాలే కోల్పోతావేమో![1]

لَعَلَّكَ بَاخِعٌ نَّفۡسَكَ اَلَّا يَكُوۡنُوۡا مُؤۡمِنِيۡنَ ③

4. మేము కోరితే ఆకాశం నుండి వారిపై ఒక అద్భుత సంకేతాన్ని (*ఆయత్‌ను*) అవతరింపజేసి, దానికి వారి మెడలను నమ్రతతో వంగి పోయేలా చేసేవారము.

اِنۡ نَّشَاۡ نُنَزِّلۡ عَلَيۡهِمۡ مِّنَ السَّمَآءِ اٰيَةً فَظَلَّتۡ اَعۡنَاقُهُمۡ لَهَا خٰضِعِيۡنَ ④

5. అనంత కరుణామయుని (అల్లాహ్) తరఫు నుంచి వారి వద్దకు ఏ నూతన ఉపదేశం వచ్చినా, వారు దాని పట్ల విముఖత చూపకుండా ఉండలేదు.

وَمَا يَاۡتِيۡهِمۡ مِّنۡ ذِكۡرٍ مِّنَ الرَّحۡمٰنِ مُحۡدَثٍ اِلَّا كَانُوۡا عَنۡهُ مُعۡرِضِيۡنَ ⑤

---

1) ఇటువంటి ఆయత్‌కు చూడండి, 18:6.

6. వాస్తవానికి, వారు తిరస్కరించారు, కాని
త్వరలోనే వారు ఎగతాళి చేస్తూ వచ్చిన దాని
యధార్థమేమిటో వారికి తెలిసి పోతుంది. [2]

فَقَدْ كَذَّبُوْا فَسَيَاْتِيْهِمْ اَنْۢبٰٓؤُا مَا
كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ⑥

7. ఏమీ? వారు భూమివైపు చూడలేదా?
మేము దానిలో ఎంత పుష్కలంగా శ్రేష్ఠమైన
రకరకాల (జీవరాసుల్ని) [3] పుట్టించామో?

اَوَلَمْ يَرَوْا اِلَى الْاَرْضِ كَمْ اَنْۢبَتْنَا
فِيْهَا مِنْ كُلِّ زَوْجٍ كَرِيْمٍ ⑦

8. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన
ఉంది. అయినా వారిలో చాలా మంది
విశ్వసించడం లేదు.

اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ
اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ ⑧

9. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు
కేవలం ఆయనే సర్వ శక్తిమంతుడు, అపార
కరుణా ప్రదాత.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ⑨

10. మరియు నీ ప్రభువు మూసాను ఇలా
ఆదేశించిన విషయాన్ని వారికి జ్ఞాపకం
చేయించు: "నీవు దుర్మార్గులైన జాతి ప్రజల
వద్దకు వెళ్ళు; [4]

وَاِذْ نَادٰى رَبُّكَ مُوْسٰٓى اَنِ ائْتِ
الْقَوْمَ الظّٰلِمِيْنَ ⑩

11. "ఫిర్'ఔన్ జాతివారి వద్దకు. ఏమీ?
వారికి దైవభీతి లేదా?"

قَوْمَ فِرْعَوْنَ ؕ اَلَا يَتَّقُوْنَ ⑪

12. (మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ!
వారు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తారేమో
నని నేను భయపడుతున్నాను. [5]

قَالَ رَبِّ اِنِّيْۤ اَخَافُ اَنْ يُّكَذِّبُوْنِ
ؕ ⑫

13. "నా హృదయం కుంచించుకు పోతోంది
మరియు నా నాలుక తడబడుతోంది, [6]
కావున నీవు హారూన్ వద్దకు కూడా (వ'హీ)
పంపు.

وَيَضِيْقُ صَدْرِيْ وَلَا يَنْطَلِقُ
لِسَانِيْ فَاَرْسِلْ اِلٰى هٰرُوْنَ ⑬

---

2) చూడండి, 6:4-5.
3) '*జౌజున్*: అంటే ఇక్కడ వివిధరకాలు అని అర్థం.
4) మూసా ('అ.స.) తన పరివారంతో సహా తిరిగి ఈజిప్టుకు వస్తున్నప్పుడు అతనికి ఒక వెలుగు కనిపిస్తుంది. అతను దాని దగ్గరికి వెళ్ళినప్పుడు ఈ ఆదేశం వస్తుంది.
5) దీనితో తెలిసే దేమిటంటే సాధారణ మానవుల వలె, దైవప్రవక్త ('అ.స.) లకు కూడా సహజమైన భయం కలుగవచ్చు.
6) దీనికి కారణం అతని నాలుకలో ఉన్న ముడి ('*ఉఖ్దతున్*) చూడండి, 20:25-34.

14. "మరియు వారి దగ్గర నా మీద ఒక నేరం మోపబడి ఉన్నది,[7] కావున వారు నన్ను చంపుతారేమోనని భయపడు తున్నాను."

وَلَهُمْ عَلَيَّ ذَنْبٌ فَأَخَافُ أَن يَقْتُلُونِ ⑭

15. (అల్లాహ్) సెలవిచ్చాడు: "అట్లు కానేరదు! మీరిద్దరూ మా సూచనలతో వెళ్ళండి. నిశ్చయంగా, మేము కూడా మీతో పాటు ఉండి సర్వమూ వింటూ ఉంటాము.[8]

قَالَ كَلَّا ۖ فَاذْهَبَا بِآيَاتِنَا ۖ إِنَّا مَعَكُم مُّسْتَمِعُونَ ⑮

16. "కావున మీరిద్దరూ ఫిర్'ఔన్ వద్దకు వెళ్ళి అనండి: 'నిశ్చయంగా మేము సర్వలోకాల ప్రభువు (పోషకుని) సందేశహరులము.

فَأْتِيَا فِرْعَوْنَ فَقُولَا إِنَّا رَسُولُ رَبِّ الْعَالَمِينَ ⑯

17. " 'కావున ఇస్రాయీ'ల్ సంతతి వారిని మా వెంట పంపించు.' "[9]

أَنْ أَرْسِلْ مَعَنَا بَنِي إِسْرَائِيلَ ⑰

18. (ఫిర్'ఔన్) అన్నాడు: "ఏమీ? మేము నిన్ను బాల్యంలో మా దగ్గర పోషించలేదా? మరియు నీవు నీ వయస్సులోని అనేక సంవత్సరాలు మాతో పాటు గడప లేదా!

قَالَ أَلَمْ نُرَبِّكَ فِينَا وَلِيدًا وَلَبِثْتَ فِينَا مِنْ عُمُرِكَ سِنِينَ ⑱

19. "అయినా నీవు హీనమైన ఆ పని చేశావు, కావున నీవు కృతఘ్నులలోని వాడవు!"[10]

وَفَعَلْتَ فَعْلَتَكَ الَّتِي فَعَلْتَ وَأَنتَ مِنَ الْكَافِرِينَ ⑲

20. (మూసా) అన్నాడు: "నేను దారి తప్పి ఉన్న స్థితిలో ఆ పని చేశాను!

قَالَ فَعَلْتُهَا إِذًا وَأَنَا مِنَ الضَّالِّينَ ⑳

---

7) ఇది మూసా ('అ.స.) ఈజిప్టు నుండి వెళ్ళిపోక ముందు అనుకోకుండా జరిగిన సంఘటన. ఒక ఫిర్'ఔన్ జాతివాడు, ఒక ఇస్రా'యీల్ జాతి వానితో కలహిస్తూ ఉండగా – ఇస్రా'యీలు వాని పిలుపు విని – మూసా ('అ.స.) అతనికి సహాయపడటానికి, ఫిర్'ఔన్ జాతి వానికి ఒక దెబ్బ కొట్టడంవల్ల, అతడు మరణిస్తాడు. ఆ నేరానికి వారు అతనిని చంపగోరుతారు. చూ. 28:15.

8) 'మీతోపాటు ఉండి.' అంటే అల్లాహ్ (సు.త.) నేలపైకి ప్రతి మానవుని దగ్గరికి రాడు. ఆయన జ్ఞానం ప్రతి ఒక్కరితో ఉంటుంది. కాని అల్లాహ్ (సు.త.) 'అర్ష్ పైననే కూర్చుని ఉంటాడు. అంటే విశ్వంలో జరిగేది ఏది కూడా అల్లాహ్ (సు.త.)కు తెలియకుండా లేదు.

9) ఎందుకంటే నీవు **400** సంవత్సరాలు వారిని బానిసలుగా చేసి ఉంచావు. ఇప్పుడు వారికి స్వేచ్ఛనివ్వు. నేను వారిని *బైతుల్-మఖ్దిస్* వైపునకు తీసుకొని పోతాను.

10) చూ. 28:4-22, హీనమైన పని అంటే ఒక ఫిర్'ఔన్ జాతి వానిని దెబ్బకొట్టి చంపింది.

21. "ఆ పిదప మీకు భయపడినప్పుడు మీ నుండి పారిపోయాను. కాని ఆ తరువాత నా ప్రభువు నాకు వివేకాన్ని ప్రసాదించి, నన్ను సందేశహరులలో చేర్చు కున్నాడు. [11]

فَفَرَرْتُ مِنْكُمْ لَمَّا خِفْتُكُمْ فَوَهَبَ لِيْ رَبِّيْ حُكْمًا وَّجَعَلَنِيْ مِنَ الْمُرْسَلِيْنَ ﴿21﴾

22. "ఇక నీవు నాకు చేసిన ఆ ఉపకారానికి నన్ను ఎత్తి పొడిస్తే! నీవు మాత్రం ఇస్రాయీ'ల్ సంతతి వారినంతా బానిసలుగా చేసు కున్నావు కదా!" [12]

وَتِلْكَ نِعْمَةٌ تَمُنُّهَا عَلَيَّ اَنْ عَبَّدْتَّ بَنِيْٓ اِسْرَآءِيْلَ ﴿22﴾

23. (ఫిర్'ఔన్) అడిగాడు: "అయితే ఈ సర్వలోకాల ప్రభువు అంటే ఏమిటి?" [13]

قَالَ فِرْعَوْنُ وَمَا رَبُّ الْعٰلَمِيْنَ ﴿23﴾

24. (మూసా) జవాబిచ్చాడు: "మీరు నమ్మేవారే అయితే! ఆయనే ఆకాశాలకూ మరియు భూమికీ మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు!"

قَالَ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ؕ اِنْ كُنْتُمْ مُّوْقِنِيْنَ ﴿24﴾

25. (ఫిర్'ఔన్) తన చుట్టూ ఉన్న వారితో: "ఏమీ? మీరు వింటున్నారా?" [14] అని ప్రశ్నించాడు.

قَالَ لِمَنْ حَوْلَهٗٓ اَلَا تَسْتَمِعُوْنَ ﴿25﴾

26. (మూసా) అన్నాడు: "ఆయన (అల్లాహ్) మీ ప్రభువు మరియు మీ పూర్వీకులైన మీ తాత-ముత్తాతల ప్రభువు కూడాను!"

قَالَ رَبُّكُمْ وَرَبُّ اٰبَآئِكُمُ الْاَوَّلِيْنَ ﴿26﴾

27. (ఫిర్'ఔన్) అన్నాడు: "మీ వద్దకు పంపబడిన మీ ఈ సందేశహరుడు నిశ్చయంగా, పిచ్చివాడు!"

قَالَ اِنَّ رَسُوْلَكُمُ الَّذِيْٓ اُرْسِلَ اِلَيْكُمْ لَمَجْنُوْنٌ ﴿27﴾

28. (మూసా) అన్నాడు: "మీరు గనక గ్రహించ గలిగితే! తూర్పు పడమరలకూ మరియు వాటి మధ్య నున్న సమస్తానికీ ఆయనే ప్రభువు." [15]

قَالَ رَبُّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَمَا بَيْنَهُمَا ؕ اِنْ كُنْتُمْ تَعْقِلُوْنَ ﴿28﴾

---

11) చూడండి, 28:15-16.

12) చూడండి, 28:4-5.

13) ఫిర్'ఔన్ తన దురహంకారంలో ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు. ఎందుకంటే ఈజిప్టు వాసులందరికీ అతడు,తానే దైవమని చెప్పి, తన ఆరాధ్యం చేయించుకునేవాడు. చూ.28:38.

14) నేను తప్ప మీకు మరొక ప్రభువు కూడా ఉన్నాడా?

15) చూడండి, 2:115.

شاهين 2009/1/26/بروفة أولى عربي_بروفة ثانية تلغو/A-19 Para A-T.doc

29. (ఫిర్'ఔన్) అన్నాడు: "నీవు నన్ను కాదని మరెవరినైనా ఆరాధ్యదైవంగా చేసుకుంటే నేను నిన్ను చెరసాలలో ఉన్న వారితో చేర్చుతాను."

قَالَ لَئِنِ اتَّخَذْتَ اِلٰهًا غَيْرِىْ لَاَجْعَلَنَّكَ مِنَ الْمَسْجُوْنِيْنَ ﴿29﴾

30. (మూసా) అన్నాడు: "ఏమీ? నేను నీ వద్దకు ఒక స్పష్టమైన విషయాన్ని (సత్యాన్ని) తీసుకు వచ్చిన తరువాత కూడానా?" 16

قَالَ اَوَلَوْ جِئْتُكَ بِشَىْءٍ مُّبِيْنٍ ﴿30﴾

31. (ఫిర్'ఔన్) అన్నాడు: "నీవు సత్యవంతుడవే అయితే దానిని (ఆ అద్భుత సూచనను) చూపు!"

قَالَ فَاْتِ بِهٖۤ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿31﴾

32. అప్పుడు (మూసా) తన చేతికర్రను పడవేయ గానే, అది ఒక స్పష్టమైన పెద్ద సర్పం (*సు''అబాన్*) గా మారిపోయింది. 17

فَاَلْقٰى عَصَاهُ فَاِذَا هِىَ ثُعْبَانٌ مُّبِيْنٌ ﴿32﴾

33. మరియు అతను, తన చేతిని బయటికి తీశాడు. ఇక అది చూసే వారికి తెల్లగా మెరుస్తూ కనిపించింది![18]

وَّنَزَعَ يَدَهٗ فَاِذَا هِىَ بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ﴿33﴾

34. (ఫిర్'ఔన్) తన చుట్టూ ఉన్న నాయకులతో అన్నాడు: "నిశ్చయంగా ఇతనొక నేర్పుగల మాంత్రికుడు.

قَالَ لِلْمَلَاِ حَوْلَهٗۤ اِنَّ هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ﴿34﴾

35. "ఇతను తన మంత్రజాలంతో మిమ్మల్ని మీ భూమి నుండి వెళ్ళగొట్ట గోరుతున్నాడు, అయితే మీ సెలవు (సలహా) ఏమిటి?" 19

يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ اَرْضِكُمْ بِسِحْرِهٖ ۖ فَمَاذَا تَاْمُرُوْنَ ﴿35﴾

36. వారన్నారు: "ఇతనికీ మరియు ఇతని సోదరునికి కొంత గడువునిచ్చి, పట్టణా లన్నింటిలో (మంత్రగాళ్ళను) సమీకరించే వారిని పంపించండి.

قَالُوْۤا اَرْجِهْ وَاَخَاهُ وَابْعَثْ فِى الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿36﴾

---

16) చూడండి, 12:1.

17) *జాన్నున్* (27:10, 28:31) అంటే - చిన్న సర్పం. *సు''అబానున్* (7:107) అంటే - పెద్ద సర్పం. *'హయ్యతున్* (20:20) అంటే - చిన్నదీకావచ్చు పెద్దదీ కావచ్చు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

18) చూడండి, 7:107-108, 20:22, 27:12, 28:38.

19) చూడండి, 7:109-110.

يَاْتُوْكَ بِكُلِّ سَحَّارٍ عَلِيْمٍ ﴿37﴾

37. "మాంత్రిక విద్యలో ప్రవీణులైన వారందరినీ, వారు నీ వద్దకు తీసుకు వస్తారు."

فَجُمِعَ السَّحَرَةُ لِمِيْقَاتِ يَوْمٍ مَّعْلُوْمٍ ﴿38﴾

38. ఈ విధంగా ఒక నియమిత రోజున ఒక నియమిత ప్రదేశంలో మాంత్రికులంతా సమావేశ పరచబడ్డారు. [20]

وَّقِيْلَ لِلنَّاسِ هَلْ اَنْتُمْ مُّجْتَمِعُوْنَ ﴿39﴾

39. మరియు ప్రజలతో ఇలా ప్రశ్నించడం జరిగింది: "ఏమీ? మీరంతా సమావేశ మయ్యారా?

لَعَلَّنَا نَتَّبِعُ السَّحَرَةَ اِنْ كَانُوْا هُمُ الْغٰلِبِيْنَ ﴿40﴾

40. "ఒకవేళ మాంత్రికులు గెలుపొందితే మనమంతా వారిని అనుసరించాలి కదా!"

فَلَمَّا جَآءَ السَّحَرَةُ قَالُوْا لِفِرْعَوْنَ اَئِنَّ لَنَا لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ﴿41﴾

41. మాంత్రికులు వచ్చిన తరువాత ఫిర్'ఔన్ తో అన్నారు: "మేము గెలుపొందితే నిశ్చయంగా, మాకు బహుమానము ఉంది కదా?" [21]

قَالَ نَعَمْ وَاِنَّكُمْ اِذًا لَّمِنَ الْمُقَرَّبِيْنَ ﴿42﴾

42. (ఫిర్'ఔన్) అన్నాడు: "అవును! నిశ్చయంగా, అప్పుడు మీరు నాకు సన్నిహితులుగా ఉంటారు!"

قَالَ لَهُمْ مُّوْسٰٓى اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ ﴿43﴾

43. మూసా వారితో (మాంత్రికులతో) అన్నాడు: "మీరు విసరదలుచుకున్న వాటిని విసరండి!"

فَاَلْقَوْا حِبَالَهُمْ وَعِصِيَّهُمْ وَقَالُوْا بِعِزَّةِ فِرْعَوْنَ اِنَّا لَنَحْنُ الْغٰلِبُوْنَ ﴿44﴾

44. అప్పుడు వారు తమ త్రాళ్ళను మరియు తమ కర్రలను విసిరి ఇలా అన్నారు: "ఫిర్'ఔన్ శక్తి సాక్షిగా! నిశ్చయంగా, మేమే విజయం పొందుతాము." [22]

فَاَلْقٰى مُوْسٰى عَصَاهُ فَاِذَا هِىَ تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ﴿45﴾

45. ఆ తరువాత మూసా తన కర్రను పడవేయగా, తక్షణమే అది వారి బూటకపు కల్పనలను మ్రింగివేసింది.[23]

فَاُلْقِىَ السَّحَرَةُ سٰجِدِيْنَ ﴿46﴾

46. అప్పుడు ఆ మాంత్రికులు సాష్టాంగంలో (సజ్దాలో) పడ్డారు.

---

20) ఇది అల్లాహ్ (సు.త.) ఇచ్ఛయే! ప్రజలకు, మూసా ('అ.స.) సత్యుడని మరియు మాంత్రికులు చేసేదంతా బూటక కల్పనని నిరూపించటానికి. చూడండి, 21:18.

21) చూడండి, 7:113.

22) చూడండి, 7:116 మరియు 20:66-67.

23) చూడండి, 7:117.

47. వారు అన్నారు: "మేము సర్వలోకాల ప్రభువును విశ్వసించాము.

قَالُوْٓا اٰمَنَّا بِرَبِّ الْعٰلَمِيْنَ ﴿47﴾

48. "మూసా మరియు హారూన్‌ల ప్రభువును."

رَبِّ مُوْسٰى وَهٰرُوْنَ ﴿48﴾

49. (ఫిర్'ఔన్) అన్నాడు: "నేను మీకు అనుమతి ఇవ్వకముందే మీరు ఇతనిని విశ్వసించారా? [24] నిశ్చయంగా ఇతడే మీ గురువు, మీకు మంత్రజాల విద్యను నేర్పినవాడు. సరే! ఇప్పుడే మీరు తెలుసుకుంటారు. నేను, మీ వ్యతిరేక (ప్రతిపక్ష) దిశల, చేతులను మరియు కాళ్ళను నరికిస్తాను. మరియు మీరందరినీ సిలువపై ఎక్కిస్తాను." [25]

قَالَ اٰمَنْتُمْ لَهٗ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّهٗ لَكَبِيْرُكُمُ الَّذِيْ عَلَّمَكُمُ السِّحْرَ ۚ فَلَسَوْفَ تَعْلَمُوْنَ ۚ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَاَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ وَّلَاُوصَلِّبَنَّكُمْ اَجْمَعِيْنَ ﴿49﴾

50. (మాంత్రికులు) అన్నారు: "బాధ లేదు! నిశ్చయంగా, మేము మా ప్రభువు వద్దకే కదా మరలి పోయేది.

قَالُوْا لَا ضَيْرَ ۡ اِنَّآ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ﴿50﴾

51. "నిశ్చయంగా, మా ప్రభువు మా పాపాలను క్షమిస్తాడని మేము ఆశిస్తున్నాము, ఎందుకంటే వాస్తవానికి అందరి కంటే ముందుగా విశ్వసించిన వారము మేమే!" (3/8)

اِنَّا نَطْمَعُ اَنْ يَّغْفِرَ لَنَا رَبُّنَا خَطٰيٰنَآ اَنْ كُنَّآ اَوَّلَ الْمُؤْمِنِيْنَ ﴿51﴾

52. * మరియు మేము మూసాకు ఈ విధంగా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము: "నీవు నా దాసులను రాత్రివేళ తీసుకొని వెళ్ళిపో నిశ్చయంగా, మీరు వెంబడించబడతారు." [26]

وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اَنْ اَسْرِ بِعِبَادِيْٓ اِنَّكُمْ مُّتَّبَعُوْنَ ﴿52﴾

53. తరువాత ఫిర్'ఔన్ అన్ని పట్టణాలకు సమీకరించే వారిని పంపాడు.

فَاَرْسَلَ فِرْعَوْنُ فِى الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿53﴾

54. (ఇలా ప్రకటన చేయించాడు): "వాస్తవానికి వీరు (ఈ ఇస్రాయీ'ల్ సంతతి వారు) ఒక చిన్న తెగ వారు మాత్రమే.

اِنَّ هٰٓؤُلَآءِ لَشِرْذِمَةٌ قَلِيْلُوْنَ ﴿54﴾

---

24) చూడండి, 7:123.
25) చూడండి, 5:33 మరియు 7:124.
26) చూడండి, 7:130.

وَاِنَّهُمْ لَنَا لَغَآئِظُوْنَ ﴿55﴾

55. "మరియు నిశ్చయంగా, వారు మాకు చాలా కోపం తెప్పించారు;

وَاِنَّا لَجَمِيْعٌ حٰذِرُوْنَ ﴿56﴾

56. "మరియు నిశ్చయంగా, మనమందరం అప్రమత్తంగా ఉండే వారము."

فَاَخْرَجْنٰهُمْ مِّنْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿57﴾

57. కావున మేము వారిని (ఫిర్'ఔన్ జాతి వారిని) తోటల నుండి మరియు చెలమల నుండి వెళ్ళగొట్టాము;

وَّكُنُوْزٍ وَّمَقَامٍ كَرِيْمٍ ﴿58﴾

58. మరియు కోశాగారాల నుండి మరియు ఉన్నతమైన స్థానాల నుండి కూడా!

كَذٰلِكَ ؕ وَاَوْرَثْنٰهَا بَنِيْٓ اِسْرَآءِيْلَ ﴿59﴾

59. ఈ విధంగా! మేము ఇస్రాయీ'ల్ సంతతి వారిని, వాటికి వారసులుగా చేశాము.[27]

فَاَتْبَعُوْهُمْ مُّشْرِقِيْنَ ﴿60﴾

60. అప్పుడు (ఫిర్'ఔన్ జాతి) వారు సూర్యోదయ కాలమున (ఇస్రాయీ'ల్ సంతతి) వారిని వెంబడించారు.

فَلَمَّا تَرَآءَ الْجَمْعٰنِ قَالَ اَصْحٰبُ مُوْسٰٓى اِنَّا لَمُدْرَكُوْنَ ﴿61﴾

61. ఆ ఇరు పక్షాల వారు ఒకరినొకరు ఎదురు పడినప్పుడు, మూసా అనుచరులు అన్నారు: "నిశ్చయంగా, మేము పట్టుబడి పోతాము!"

قَالَ كَلَّا ۚ اِنَّ مَعِيَ رَبِّيْ سَيَهْدِيْنِ ﴿62﴾

62. (మూసా) అన్నాడు: "అట్లు కానేరదు! నిశ్చయంగా, నా ప్రభువు నాతో ఉన్నాడు. ఆయన నాకు మార్గదర్శకత్వం చేస్తాడు (మార్గం చూపుతాడు)." [28]

فَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اَنِ اضْرِبْ بِّعَصَاكَ الْبَحْرَ ؕ فَانْفَلَقَ فَكَانَ كُلُّ فِرْقٍ كَالطَّوْدِ الْعَظِيْمِ ﴿63﴾

63. అప్పుడు మేము మూసాకు: "నీ చేతి కర్రతో సముద్రాన్ని కొట్టు!" అని వ'హీ ద్వారా తెలిపాము. అప్పుడది హటాత్తుగా చీలి పోయింది, దాని ప్రతి భాగం ఒక మహా పర్వతం మాదిరిగా అయిపోయింది. [29]

---

27) చూడండి, 7:137.
28) అంటే అల్లాహ్ (సు.త.) సహాయం నాతో ఉంది.
29) చూడండి, 20:77.

وَاَزْلَفْنَا ثَمَّ الْاٰخَرِيْنَ (64)

64. మరియు అక్కడికి మేము రెండవ పక్షం వారిని సమీపింపజేశాము.

وَاَنْجَيْنَا مُوْسٰى وَمَنْ مَّعَهٗۤ اَجْمَعِيْنَ (65)

65. మరియు మేము మూసాను మరియు అతనితో పాటు ఉన్న వారందరినీ రక్షించాము.

ثُمَّ اَغْرَقْنَا الْاٰخَرِيْنَ (66)

66. ఆ తరువాత మేము మిగతా వారందరినీ ముంచి వేశాము.

اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ (67)

67. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించడం లేదు.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ (68)

68. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు అపార కరుణాప్రదాత.

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ اِبْرٰهِيْمَ (69)

69. ఇక వారికి ఇబ్రాహీమ్ గాధను వినిపించు.

اِذْ قَالَ لِاَبِيْهِ وَقَوْمِهٖ مَا تَعْبُدُوْنَ (70)

70. అతను తన తండ్రితో మరియు తన జాతి వారితో: "మీరెవరిని ఆరాధిస్తున్నారు?" అని అడిగినపుడు;

قَالُوْا نَعْبُدُ اَصْنَامًا فَنَظَلُّ لَهَا عٰكِفِيْنَ (71)

71. వారన్నారు: "మేము విగ్రహాలను ఆరాధిస్తున్నాము మరియు మేము వాటికే ఎల్లప్పుడూ భక్తులమై ఉంటాము."

قَالَ هَلْ يَسْمَعُوْنَكُمْ اِذْ تَدْعُوْنَ (72)

72. (ఇబ్రాహీమ్) అన్నాడు: "మీరు వీటిని పిలిచినప్పుడు ఇవి మీ మొర ఆలకిస్తాయా?

اَوْ يَنْفَعُوْنَكُمْ اَوْ يَضُرُّوْنَ (73)

73. "లేదా, మీకేమైనా మేలు చేయగలవా? లేదా హాని చేయగలవా?"

قَالُوْا بَلْ وَجَدْنَاۤ اٰبَآءَنَا كَذٰلِكَ يَفْعَلُوْنَ (74)

74. వారన్నారు: "అలా కాదు! మేము మా తండ్రి-తాతలను ఇలా చేస్తూ ఉండగా చూశాము."

قَالَ اَفَرَءَيْتُمْ مَّا كُنْتُمْ تَعْبُدُوْنَ (75)

75. అతను ఇలా అడిగాడు: "ఏమీ? మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరెవరిని ఆరాధిస్తున్నారో?

اَنْتُمْ وَاٰبَآؤُكُمُ الْاَقْدَمُوْنَ (76)

76. "మీరు గానీ మరియు మీ పూర్వీకులైన మీ తాత-ముత్తాతలు గానీ (ఆలోచించారా)?

77. "ఎందుకంటే! నిశ్చయంగా, ఇవన్నీ నా శత్రువులే! కేవలం ఆ సర్వ లోకాల ప్రభువు తప్ప!

فَإِنَّهُمْ عَدُوٌّ لِّيٓ إِلَّا رَبَّ ٱلْعَٰلَمِينَ ۝٧٧

78. "ఆయనే నన్ను సృష్టించాడు. కాబట్టి ఆయనే నాకు మార్గదర్శకత్వం చేస్తాడు.

ٱلَّذِى خَلَقَنِى فَهُوَ يَهْدِينِ ۝٧٨

79. "ఆయనే నాకు తినిపిస్తాడు మరియు త్రాపిస్తాడు.

وَٱلَّذِى هُوَ يُطْعِمُنِى وَيَسْقِينِ ۝٧٩

80. "మరియు **నేను వ్యాధిగ్రస్తుడనైతే, ఆయనే నన్ను నయం చేస్తాడు.**

وَإِذَا مَرِضْتُ فَهُوَ يَشْفِينِ ۝٨٠

81. "మరియు ఆయనే నన్ను మరణింపజేస్తాడు, తరువాత మళ్ళీ బ్రతికింపజేస్తాడు.

وَٱلَّذِى يُمِيتُنِى ثُمَّ يُحْيِينِ ۝٨١

82. "మరియు ఆయనే తీర్పు దినమున నా తప్పులను క్షమిస్తాడని నేను ఆశిస్తున్నాను.

وَٱلَّذِىٓ أَطْمَعُ أَن يَغْفِرَ لِى خَطِيٓـَٔتِى يَوْمَ ٱلدِّينِ ۝٨٢

83. "మరియు ఓ నా ప్రభూ! నాకు వివేకాన్ని ప్రసాదించు మరియు నన్ను సద్వర్తనులలో కలుపు.

رَبِّ هَبْ لِى حُكْمًا وَأَلْحِقْنِى بِٱلصَّٰلِحِينَ ۝٨٣

84. "మరియు భావితరాల వారి (నోటిలో) నన్ను కీర్తి శేషునిగా ఉంచు. [30]

وَٱجْعَل لِّى لِسَانَ صِدْقٍ فِى ٱلْءَاخِرِينَ ۝٨٤

85. "మరియు సర్వసుఖాల స్వర్గానికి వారసులయ్యే వారిలో నన్ను చేర్చు.

وَٱجْعَلْنِى مِن وَرَثَةِ جَنَّةِ ٱلنَّعِيمِ ۝٨٥

86. "మరియు నా తండ్రిని క్షమించు. నిశ్చయంగా, అతడు మార్గభ్రష్టులలోని వాడే![31]

وَٱغْفِرْ لِأَبِىٓ إِنَّهُۥ كَانَ مِنَ ٱلضَّآلِّينَ ۝٨٦

87. "మరియు అందరూ తిరిగి బ్రతికించబడే రోజు నన్ను అవమానం పాలు చేయకు.

وَلَا تُخْزِنِى يَوْمَ يُبْعَثُونَ ۝٨٧

88. "ఆ రోజు ధనసంపత్తులు గానీ, సంతానం గానీ పనికిరావు!

يَوْمَ لَا يَنفَعُ مَالٌ وَلَا بَنُونَ ۝٨٨

89. "కేవలం నిర్మలమైన హృదయంతో అల్లాహ్ సన్నిధిలో హాజరయ్యే వాడు మాత్రమే (ఆనాడు మోక్షం పొందుతాడు)!"

إِلَّا مَنْ أَتَى ٱللَّهَ بِقَلْبٍ سَلِيمٍ ۝٨٩

---

30) చూడండి, 19:50.
31) చూడండి, 19:47-48 మరియు 9:114.

وَاُزْلِفَتِ الْجَنَّةُ لِلْمُتَّقِيْنَ ۙ (90)

90. మరియు (ఆ రోజు) స్వర్గం దైవభీతి గలవారి దగ్గరకు తీసుకురాబడుతుంది.

وَبُرِّزَتِ الْجَحِيْمُ لِلْغٰوِيْنَ ۙ (91)

91. మరియు నరకం మార్గం తప్పిన వారి ముందు ప్రత్యక్ష పరచబడుతుంది.

وَقِيْلَ لَهُمْ اَيْنَمَا كُنْتُمْ تَعْبُدُوْنَ ۙ (92)

92. మరియు వారితో అనబడుతుంది: "మీరు ఆరాధించేవారు (ఆ దైవాలు) ఇప్పుడు ఎక్కడున్నారు?

مِنْ دُوْنِ اللّٰهِ ۭ هَلْ يَنْصُرُوْنَكُمْ اَوْ يَنْتَصِرُوْنَ ۭ (93)

93. "అల్లాహ్‌ను వదిలి (మీరు వాటిని ఆరాధించారు కదా)! ఏమీ? వారు మీకు సహాయం చేయగలరా? లేదా తమకు తామైనా సహాయం చేసుకోగలరా?" [32]

فَكُبْكِبُوْا فِيْهَا هُمْ وَالْغَاوٗنَ ۙ (94)

94. అప్పుడు వారు మరియు (వారిని) మార్గం తప్పించిన వారు, అందు (నరకం) లోకి విసిరివేయబడతారు.

وَجُنُوْدُ اِبْلِيْسَ اَجْمَعُوْنَ ۭ (95)

95. మరియు వారితో బాటు *ఇబ్లీస్* సైనికులందరూ.[33]

قَالُوْا وَهُمْ فِيْهَا يَخْتَصِمُوْنَ ۙ (96)

96. వారు పరస్పరం తగువులాడుతూ ఇలా అంటారు:

تَاللّٰهِ اِنْ كُنَّا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۙ (97)

97. "అల్లాహ్ సాక్షిగా! మేము స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నాము.

اِذْ نُسَوِّيْكُمْ بِرَبِّ الْعٰلَمِيْنَ (98)

98. "ఎప్పుడైతే మేము మిమ్మల్ని సర్వలోకాల ప్రభువుతో సమానులుగా చేశామో!

وَمَآ اَضَلَّنَآ اِلَّا الْمُجْرِمُوْنَ (99)

99. "మరియు మమ్మల్ని మార్గభ్రష్టులుగా చేసింది కేవలం ఈ అపరాధులే. [34]

فَمَا لَنَا مِنْ شَافِعِيْنَ ۙ (100)

100. "మా కిప్పుడు సిఫారసు చేసేవారు ఎవ్వరూ లేరు.

---

32) అంటే దైవతలుగా భావించబడిన పుణ్య పురుషులు మరియు విగ్రహాలు లేక మానవుడు ఆరాధించే సంపత్తులు, హోదాలు ఉన్నత స్థానాలు మొదలైనవి. చూడండి, 10:28-29

33) చూడండి, 2:24 19:68 మరియు 19:83.

34) చూడండి, 7:38, 33:67-68 మరియు 38:60-61.

101. "మరియు ఏ ప్రాణ స్నేహితుడు కూడా లేడు.

وَلَا صَدِيقٍ حَمِيمٍ ﴿١٠١﴾

102. "ఒకవేళ మళ్ళీ మరలి పోయే అవకాశం మాకు దొరికి ఉంటే, మేము తప్పకుండా విశ్వసించిన వారిలో చేరిపోతాము!" [35]

فَلَوْ اَنَّ لَنَا كَرَّةً فَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿١٠٢﴾

103. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించడం లేదు.

اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ ﴿١٠٣﴾

104. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ﴿١٠٤﴾

105. నూ'హ్ జాతి, సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించింది.

كَذَّبَتْ قَوْمُ نُوْحِ ۟الْمُرْسَلِيْنَ ﴿١٠٥﴾

106. వారి సహోదరుడు నూ'హ్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవ భీతి లేదా?

اِذْ قَالَ لَهُمْ اَخُوْهُمْ نُوْحٌ اَلَا تَتَّقُوْنَ ﴿١٠٦﴾

107. "నిశ్చయంగా నేను మీ వద్దకు పంపబడిన, విశ్వాసనీయుడైన సందేశహరుడను.

اِنِّيْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ﴿١٠٧﴾

108. "కావున మీరు అల్లాహ్ యందు భయ- భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿١٠٨﴾

109. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతి ఫలాన్ని అడగటంలేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉన్నది.

وَمَاۤ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ ۚ اِنْ اَجْرِىَ اِلَّا عَلٰى رَبِّ الْعٰلَمِيْنَ ﴿١٠٩﴾

110. "కావున మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు నన్ను అనుసరించండి." (**1/2**)

فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿١١٠﴾

111. * వారన్నారు: "ఏమీ? మేము నిన్ను విశ్వసించాలా? నిన్ను కేవలం అధములైన వారే [36] కదా అనుసరిస్తున్నది?"

قَالُوْۤا اَنُؤْمِنُ لَكَ وَاتَّبَعَكَ الْاَرْذَلُوْنَ ﴿١١١﴾

---

35) చూడండి, 6:27-28.

36) *అల్-అర్జలూన్:* ధనసంపత్తులు లేనివారు. సమాజంలో తక్కువ శ్రేణికి చెందినవారిగా లెక్కించబడేవారు. లేక అధమమైనవిగా భావించే వృత్తులు చేసేవారు. చూడండి, 11:27.

112. (నూ'హ్) అన్నాడు: "వారేమి (పనులు) చేస్తూ ఉండేవారో నాకేం తెలుసు?

قَالَ وَمَا عِلْمِيْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿112﴾

113. "వారి లెక్క కేవలం నా ప్రభువు వద్ద ఉంది. మీరిది అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది. [37]

اِنْ حِسَابُهُمْ اِلَّا عَلٰى رَبِّيْ لَوْ تَشْعُرُوْنَ ﴿113﴾

114. "మరియు నేను విశ్వసించే వారిని గెంటివేసేవాడను కాను.

وَمَآ اَنَا بِطَارِدِ الْمُؤْمِنِيْنَ ﴿114﴾

115. "నేను కేవలం స్పష్టంగా హెచ్చరిక చేసే వాడను మాత్రమే!"

اِنْ اَنَا اِلَّا نَذِيْرٌ مُّبِيْنٌ ﴿115﴾

116. వారన్నారు: "ఓ నూ'హ్! నీవు దీనిని మానుకోక పోతే, నీవు తప్పక రాళ్ళు రువ్వి చంపబడతావు."

قَالُوْا لَئِنْ لَّمْ تَنْتَهِ يٰنُوْحُ لَتَكُوْنَنَّ مِنَ الْمَرْجُوْمِيْنَ ﴿116﴾

117. (నూ'హ్) అన్నాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నా జాతివారు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తున్నారు.

قَالَ رَبِّ اِنَّ قَوْمِيْ كَذَّبُوْنِ ﴿117﴾

118. "కావున నీవే నాకూ మరియు వారికీ మధ్య తీర్పుచేయి. మరియు నన్నూ మరియు నాతో పాటు ఉన్న విశ్వాసులనూ కాపాడు." [38]

فَافْتَحْ بَيْنِيْ وَبَيْنَهُمْ فَتْحًا وَّنَجِّنِيْ وَمَنْ مَّعِيَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿118﴾

119. ఆ పిదప మేము అతనిని మరియు అతనితో పాటు నిండు నావలో ఎక్కి ఉన్న వారినందరినీ కాపాడాము.

فَاَنْجَيْنٰهُ وَمَنْ مَّعَهٗ فِي الْفُلْكِ الْمَشْحُوْنِ ﴿119﴾

120. ఆ తరువాత మిగతా వారినందరినీ ముంచివేశాము. [39]

ثُمَّ اَغْرَقْنَا بَعْدُ الْبَاقِيْنَ ﴿120﴾

---

37) ఏ మానవుడుకూడా ఇతర మానవుడి హృదయంలో ఏముందో ఎరుగలేడు. కావున ఒకడు: 'నేను విశ్వాసుణ్ణి.' అని పలికి, తన ధర్మానికి విరుద్ధమైన చేష్టలు చేయడో, మాటలు పలుకడో, అట్టివాడు విశ్వాసుడిగానే పరిగణించబడాలి. మానవుని హృదయంలో ఉన్నది కేవలం అల్లాహ్ (సు.త.)కే తెలుసు. కావున ఏ మానవునికి కూడా, ఇతర మానవుని విశ్వాసం గురించి అతని హృదయంలో ఉన్న ఆలోచనలను గురించి నిర్ణయం తీసుకునే హక్కులేదు.

38) చూడండి, 7:89.

39) నూ'హ్ ('అ.స.) గాథ కొరకు చూ. 11:25-48. ముంచివేయబడినవారిలో నూ'హ్ ('అ.స.) యొక్క ఒకభార్య, కుమారుడు కూడా ఉన్నారు. ఎందుకంటే వారు సత్య-తిరస్కారులు.

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٢١﴾

121. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించడం లేదు.

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٢٢﴾

122. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే సర్వ శక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

كَذَّبَتْ عَادٌ الْمُرْسَلِينَ ﴿١٢٣﴾

123. 'ఆద్ జాతి, సందేశహరులను అసత్య-వాదులని తిరస్కరించింది.

إِذْ قَالَ لَهُمْ أَخُوهُمْ هُودٌ أَلَا تَتَّقُونَ ﴿١٢٤﴾

124. వారి సహోదరుడు [40] హూద్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీరు దైవభీతి కలిగి ఉండరా?

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٢٥﴾

125. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంప బడిన, విశ్వాసనీయుడైన సందేశహరుడను.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٢٦﴾

126. "కావున మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٢٧﴾

127. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉంది.

أَتَبْنُونَ بِكُلِّ رِيعٍ آيَةً تَعْبَثُونَ ﴿١٢٨﴾

128. "ఏమీ? మీరు కేవలం ఆడంబరానికి ప్రతి ఎత్తైన స్థలం మీద ఒక స్మారకాన్ని నిర్మిస్తారా?

وَتَتَّخِذُونَ مَصَانِعَ لَعَلَّكُمْ تَخْلُدُونَ ﴿١٢٩﴾

129. "మరియు మీరు శాశ్వతంగా ఇక్కడే ఉండి పోతారన్నట్లు పెద్దపెద్ద కోటలు కడతారా?

وَإِذَا بَطَشْتُم بَطَشْتُمْ جَبَّارِينَ ﴿١٣٠﴾

130. "మరియు మీరు ఎవరినైనా పట్టు కుంటే, అతి క్రూరులై పట్టుకుంటారా?

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٣١﴾

131. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَاتَّقُوا الَّذِي أَمَدَّكُم بِمَا تَعْلَمُونَ ﴿١٣٢﴾

132. "మరియు మీకు తెలిసి వున్న (మంచి) వస్తువులను, మీకు విస్తారంగా ఇచ్చిన ఆయన (అల్లాహ్) యందు భయ-భక్తులు కలిగి ఉండండి.

---

40) సహోదరుడు అంటే జాతి సోదరుడు. అదే జాతికి చెందినవాడు. ఇంకా చూడండి,7:65.

133. "ఆయన విస్తారంగా మీకు పశువులను మరియు సంతానాన్ని అనుగ్రహించాడు;

134. "మరియు తోటలను మరియు చెలమలను.

135. "నిశ్చయంగా, మీపై ఒక మహా దినమున (పడబోయే) శిక్షకు నేను భయపడుతున్నాను!"

136. వారన్నారు: "నీవు ఉపదేశించినా, ఉపదేశించకపోయినా మాకు అంతా సమానమే!

137. "ఇది మా పూర్వీకుల యొక్క ప్రాచీన ఆచారమే! [41]

138. "మరియు మాకు ఎలాంటి శిక్ష విధించబడదు."

139. అప్పుడు వారు అతన్ని అసత్య-వాదుడని తిరస్కరించారు. కావున మేము వారిని నాశనం చేశాము. [42] నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించడం లేదు.

140. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే సర్వ శక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

141. స'మూద్ జాతి, సందేశహరులను అసత్య-వాదులని తిరస్కరించింది. [43]

142. వారి సహోదరుడు 'సాలి'హ్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి

اَمَدَّكُمۡ بِاَنۡعَامٍ وَّبَنِيۡنَ ۚ 133

وَجَنّٰتٍ وَّعُيُوۡنٍ ۚ 134

اِنِّىۡۤ اَخَافُ عَلَيۡكُمۡ عَذَابَ يَوۡمٍ
عَظِيۡمٍ ؕ 135

قَالُوۡا سَوَآءٌ عَلَيۡنَاۤ اَوَعَظۡتَ اَمۡ لَمۡ
تَكُنۡ مِّنَ الۡوٰعِظِيۡنَ ۙ 136

اِنۡ هٰذَاۤ اِلَّا خُلُقُ الۡاَوَّلِيۡنَ ۙ 137

وَمَا نَحۡنُ بِمُعَذَّبِيۡنَ ۚ 138

فَكَذَّبُوۡهُ فَاَهۡلَكۡنٰهُمۡ ؕ اِنَّ فِىۡ ذٰلِكَ
لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكۡثَرُهُمۡ مُّؤۡمِنِيۡنَ
139

وَاِنَّ رَبَّكَ لَهُوَ الۡعَزِيۡزُ الرَّحِيۡمُ ۚ 140

كَذَّبَتۡ ثَمُوۡدُ الۡمُرۡسَلِيۡنَ ۖ ۚ 141

اِذۡ قَالَ لَهُمۡ اَخُوۡهُمۡ صٰلِحٌ اَلَا
تَتَّقُوۡنَ ۚ 142

---

41) కాబట్టి మేము దానిని విడువలేము.

42) 'ఆద్ జాతి ఒక బలవంతమైన సమాజం. చూడండి 89:8 మరియు 41:15.అయినా వారు సత్యాన్ని తిరస్కరించి, దౌర్జన్యాలు చేసి నందుకు నాశనం చేయబడ్డారు.

43) స'మూద్ జాతి వారి నివాసం స'ఊది 'అరేబియాలో **'హిజ్ర్** అనే ప్రాంతంలో ఉండేది. ఆ ప్రాంతం **మదాయన్ 'సాలి'హ్** అని కూడా అనబడుతుంది. వారు అరబ్బులు. దైవప్రవక్త ('స'అ.స.) తబూక్ దండయాత్రకు పోయేటప్పుడు, ఈ ప్రాంతం గుండా ప్రయాణం చేశారు. అక్కడి నుండి పోయేటప్పుడు తమ ఒంటెను త్వరత్వరగా నడిపిస్తూ, తమ అనుచరులతో అల్లాహ్ (సు.త.)ను క్షమాపణ కోరుతూ త్వరత్వరగా ఈ ప్రాంతం నుండి సాగిపోండన్నారు.

లేదా? [44]

اِنِّیْ لَكُمْ رَسُوْلٌ اَمِیْنٌ ﴿۱۴۳﴾

143. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంప బడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

فَاتَّقُوا اللّٰهَ وَاَطِیْعُوْنِ ﴿۱۴۴﴾

144. "కావున మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَاۤ اَسْـَٔلُكُمْ عَلَیْهِ مِنْ اَجْرٍ ۚ اِنْ اَجْرِیَ اِلَّا عَلٰی رَبِّ الْعٰلَمِیْنَ ﴿۱۴۵﴾

145. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉంది.

اَتُتْرَكُوْنَ فِیْ مَا هٰهُنَاۤ اٰمِنِیْنَ ﴿۱۴۶﴾

146. "మీరిప్పుడు ఇక్కడ ఉన్న స్థితిలోనే సుఖశాంతులలో ఎల్లపుడూ వదలివేయ బడతారని అనుకుంటున్నారా?

فِیْ جَنّٰتٍ وَّعُیُوْنٍ ﴿۱۴۷﴾

147. "తోటలలో మరియు చెలమలలో!

وَّزُرُوْعٍ وَّنَخْلٍ طَلْعُهَا هَضِیْمٌ ﴿۱۴۸﴾

148. "మరియు ఈ పొలాలలో, మాగిన పండ్ల గుత్తులు గల ఖర్జూరపు చెట్ల మధ్య; [45]

وَتَنْحِتُوْنَ مِنَ الْجِبَالِ بُیُوْتًا فٰرِهِیْنَ ﴿۱۴۹﴾

149. "మరియు మీరు కొండలను తొలిచి ఎంతో నేర్పుతో గృహాలను నిర్మిస్తూ ఉంటారని![46]

فَاتَّقُوا اللّٰهَ وَاَطِیْعُوْنِ ﴿۱۵۰﴾

150. "కావున మీరు, అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَلَا تُطِیْعُوْۤا اَمْرَ الْمُسْرِفِیْنَ ﴿۱۵۱﴾

151. "మరియు మితిమీరి ప్రవర్తించే వారి ఆజ్ఞను అనుసరించకండి.

الَّذِیْنَ یُفْسِدُوْنَ فِی الْاَرْضِ وَلَا یُصْلِحُوْنَ ﴿۱۵۲﴾

152. "ఎవరైతే, భూమిలో కల్లోలం రేకెత్తిస్తున్నారో మరియు ఎన్నడూ సంస్కరణను చేపట్టరో!"

قَالُوْۤا اِنَّمَاۤ اَنْتَ مِنَ الْمُسَحَّرِیْنَ ﴿۱۵۳﴾

153. వారన్నారు: "నిశ్చయంగా, నీవు మంత్ర జాలంతో వశపరచుకోబడ్డావు!

---

44) చూడండి, 7:73 మరియు 11:61-68.

45) **'తల్'ఉన్:** అంటే క్రొత్తగా పుట్టే ఖర్జూర ఫలం. కొద్దిగా పెద్దదైన తరువాత దానిని **బల్'హున్,** ఆ తరువాత **బస్రున్**, ఆ పిదప **ర'త్బున్,** చివరకు **తమ్రున్**. ఈ విధంగా వేర్వేరు స్థితులలో ఖర్జూరఫలం పిలువబడుతోంది.

46) చూడండి, 7:74.

154. "నీవు కేవలం మా వంటి ఒక మానవుడవు మాత్రమే! కావున నీవు సత్యవంతుడవే అయితే, ఏదైనా అద్భుత సూచన తీసుకురా!"

مَآ اَنۡتَ اِلَّا بَشَرٌ مِّثۡلُنَا ۖۚ فَاۡتِ بِاٰيَةٍ اِنۡ كُنۡتَ مِنَ الصّٰدِقِيۡنَ ﴿154﴾

155. (సాలిహ్) అన్నాడు: "ఇదిగో ఈ ఆడ ఒంటె. దీనికి నీరు త్రాగే వంతు మరియు మీ కొరకు నీరు త్రాగే వంతు నిర్ధారిత దినములో ఉన్నది. [47]

قَالَ هٰذِهٖ نَاقَةٌ لَّهَا شِرۡبٌ وَّلَـكُمۡ شِرۡبُ يَوۡمٍ مَّعۡلُوۡمٍ ﴿155﴾

156. "దీనికి హాని కలిగించకండి. అలా చేస్తే ఒక మహా దినపు శిక్ష మిమ్మల్ని పట్టుకుంటుంది."

وَلَا تَمَسُّوۡهَا بِسُوۡٓءٍ فَيَاۡخُذَكُمۡ عَذَابُ يَوۡمٍ عَظِيۡمٍ ﴿156﴾

157. కాని వారు దాని వెనుకకాలి మోకాలి పెద్ద నరమును కోసి చంపారు, ఆ తరువాత వారు పశ్చాత్తాపపడుతూ ఉండిపోయారు. [48]

فَعَقَرُوۡهَا فَاَصۡبَحُوۡا نٰدِمِيۡنَ ﴿157﴾

158. అంతే, శిక్ష వారిని కబళించింది. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. కాని వారిలో చాలా మంది విశ్వసించలేదు.

فَاَخَذَهُمُ الۡعَذَابُ ؕ اِنَّ فِىۡ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكۡثَرُهُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿158﴾

159. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే సర్వ శక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الۡعَزِيۡزُ الرَّحِيۡمُ ﴿159﴾

160. లూ'త్ జాతి, సందేశహరులను అసత్య- వాదులని తిరస్కరించింది. [49]

كَذَّبَتۡ قَوۡمُ لُوۡطِ ۨالۡمُرۡسَلِيۡنَ ﴿160﴾

161. వారి సహోదరుడు లూ'త్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

اِذۡ قَالَ لَهُمۡ اَخُوۡهُمۡ لُوۡطٌ اَلَا تَتَّقُوۡنَ ﴿161﴾

---

47) ఒంటె వృత్తాంతానికి చూడండి, 7:73-77.

48) వారు ఆ ఒంటెను చంపిన తరువాత 'సాలి'హ్ ('అ.స.) అన్నారు. మీకు **3** రోజుల వ్యవధి మాత్రమే ఉంది. 4వ రోజు వారు అల్లాహ్ శిక్ష అవతరించడం చూసి పశ్చాత్తాప పడ్డారు. కాని శిక్ష వచ్చిన తరువాత పడే పశ్చాత్తాపం లాభదాయకం కాజాలదు.

49) లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:69-83 లూ'త్ ('అ.స.) ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క సోదరుడైన **హారాన్ బిన్-ఆ'జర్** కుమారులు. అతను కూడా ఇబ్రాహీం ('అ.స.) జీవిత కాలంలోనే ప్రవక్తగా ఎన్నుకొనబడి, సోడోమ్ మరియు గొమొర్రాహ్ ప్రాంతాలకు పంపబడ్డారు. అవి జోర్డాన్‌లో మృత సముద్ర (Dead Sea), ప్రాంతంలో ఉండేవి.

اِنِّيۡ لَـكُمۡ رَسُوۡلٌ اَمِيۡنٌ ۝162

162. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంప బడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

فَاتَّقُوا اللّٰهَ وَاَطِيۡعُوۡنِ‌ ۝163

163. "కావున మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَاۤ اَسۡـَٔلُكُمۡ عَلَيۡهِ مِنۡ اَجۡرٍ‌ ۚ اِنۡ اَجۡرِىَ اِلَّا عَلٰى رَبِّ الۡعٰلَمِيۡنَ ۝164

164. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉన్నది.

اَتَاۡتُوۡنَ الذُّكۡرَانَ مِنَ الۡعٰلَمِيۡنَ ۝165

165. "(ప్రకృతికి విరుద్ధంగా) సర్వ లోకంలో కెల్లా మీరే పురుషుల వద్దకు పోతారేమిటి?

وَتَذَرُوۡنَ مَا خَلَقَ لَـكُمۡ رَبُّكُمۡ مِّنۡ اَزۡوَاجِكُمۡ‌ ؕ بَلۡ اَنۡتُمۡ قَوۡمٌ عٰدُوۡنَ ۝166

166. "మీ ప్రభువు, మీ కొరకు సహవాసులు (అ'జ్వాజ్) గా పుట్టించిన వారిని విడిచిపెడు తున్నారేమిటి? అలా కాదు, మీరు హద్దుమీరి ప్రవర్తించే జాతివారు!" 50

قَالُوۡا لَـئِنۡ لَّمۡ تَنۡتَهِ يٰلُوۡطُ لَتَكُوۡنَنَّ مِنَ الۡمُخۡرَجِيۡنَ ۝167

167. వారన్నారు: "ఓ లూ'త్! నీవు దీనిని మానుకోకపోతే, నీవు తప్పక ఇక్కడ నుండి వెళ్ళగొట్టబడతావు!"

قَالَ اِنِّىۡ لِعَمَلِكُمۡ مِّنَ الۡقَالِيۡنَ ۝168

168. (లూ'త్) అన్నాడు:"నిశ్చయంగా, మీ ఈ చేష్టను అసహ్యించుకునేవారిలో నేనూ ఉన్నాను."

رَبِّ نَجِّنِىۡ وَاَهۡلِىۡ مِمَّا يَعۡمَلُوۡنَ ۝169

169. (ఇలా ప్రార్థించాడు): "ఓ నా ప్రభూ! నన్నూ మరియు నా కుటుంబంవారినీ వీరి చేష్టల నుండి కాపాడు."

فَنَجَّيۡنٰهُ وَاَهۡلَهٗۤ اَجۡمَعِيۡنَ ۝170

170. కావున మేము అతనిని మరియు అతని కుటుంబం వారినందరినీ కాపాడాము –

اِلَّا عَجُوۡزًا فِى الۡغٰبِرِيۡنَ‌ ۝171

171. వెనుక ఉండి పోయిన వారిలో కలసి పోయిన ముసలామె తప్ప – 51

---

50) మొదటిసారిగా చరిత్రలో స్త్రీలను విడిచి, పురుషులు - పురుషులతో రతిక్రీడ (సంభోగం) వీరే ప్రారంభించారంటారు. ఆనగరం పేరట, ఆక్రియ ఈనాటికీ సొడోమి (Sodomy) అనబడుతుంది. ఈ కాలపు పశ్చిమదేశాలలో పరస్పర అంగీకారంతో చేసే సొడోమి, లిస్బనిస్మ (Lesbianism) మరియు స్త్రీ పురుషుల వ్యభిచారాలు చట్టప్రకారం నేరంకావు. ఈ సమాజం ఎటుపోతోంది?

51) ముసలామె అంటే లూ'త్ ('అ.స.) భార్య. ఆమె సత్య-తిరస్కారి. ఆమె అదే ప్రాంత వాసి. చూడండి, 7:83, 11:81, 27:57, 29:32-33 మరియు 66:10.

ثُمَّ دَمَّرْنَا الْاٰخَرِيْنَ ﴿172﴾

172. ఆ తరువాత, మేము మిగతా వారందరినీ నాశనం చేశాము.

وَاَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا ۚ فَسَآءَ مَطَرُ الْمُنْذَرِيْنَ ﴿173﴾

173. వారిపై వర్షాన్ని కురిపించాము. అది (ముందు) హెచ్చరించబడినవారిపై (కురిపించ బడ్డ) అతి భయంకరమైన వర్షం. [52]

اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ ﴿174﴾

174. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించడం లేదు.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ﴿175﴾

175. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

كَذَّبَ اَصْحٰبُ لْـَٔيْكَةِ الْمُرْسَلِيْنَ ﴿176﴾

176. వనవాసులు (*అ'య్కహ్* వాసులు) సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించారు. [53]

اِذْ قَالَ لَهُمْ شُعَيْبٌ اَلَا تَتَّقُوْنَ ﴿177﴾

177. షు'ఐబ్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా? [54]

اِنِّيْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ﴿178﴾

178. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంప బడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿179﴾

179. "కావున మీరు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి!

وَمَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ ۚ اِنْ اَجْرِيَ اِلَّا عَلٰى رَبِّ الْعٰلَمِيْنَ ﴿180﴾

180. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలం అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉన్నది. **(5/8)**

اَوْفُوا الْكَيْلَ وَلَا تَكُوْنُوْا مِنَ الْمُخْسِرِيْنَ ﴿181﴾

181. * "మీరు (ఇచ్చినపుడు) సరిగ్గా కొలిచి ఇవ్వండి. నష్టపరిచే వారిలో చేరకండి!

---

52) చూడండి, 11:82-83.

53) *అ'య్కహ్* వాసులు అంటే, అడవి వాసులు. మద్‌యన్‌కు కొంతదూరంలో ఉన్న అడవి ప్రాంతం అ'య్‌కహ్ అనబడుతుందని కొందరి అభిప్రాయం. మరికొందరి అభిప్రాయం ఇలా ఉంది: *అ'య్కహ్* అంటే ఒక పెద్ద చెట్టు అది మద్‌యన్‌కు కొంత దూరంలో ఉండింది. దాని వాసులు ఆ చెట్టును ఆరాధించే వారు. షు'ఐబ్ ('అ.స.) మద్‌యన్ వాసులు. కావున అతను మద్‌యన్ వాసుల సోదరుడు అని పేర్కొనబడ్డారు. చూడండి, 7:85. వారు ఈ రెండు ప్రాంతాలలో ధర్మ ప్రచారం చేశారు. (ఇబ్నె-కసీ'ర్).

54) చూడండి-7:85 మరియు షు'ఐబ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:84-95.

وَزِنُوۡا بِالۡقِسۡطَاسِ الۡمُسۡتَقِيۡمِ ۚ ﴿182﴾

182. "త్రాసుతో సరిసమానంగా తూచి ఇవ్వండి.

وَلَا تَبۡخَسُوا النَّاسَ اَشۡيَآءَهُمۡ وَلَا تَعۡثَوۡا فِى الۡاَرۡضِ مُفۡسِدِيۡنَ ۚ ﴿183﴾

183. "ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమిలో కల్లోలం రేకెత్తిస్తూ దౌర్జన్య పరులుగా ప్రవర్తించకండి. [55]

وَاتَّقُوا الَّذِىۡ خَلَقَكُمۡ وَالۡجِبِلَّةَ الۡاَوَّلِيۡنَ ؕ ﴿184﴾

184. "మిమ్మల్ని మరియు మీకు పూర్వం గతించిన తరాల వారిని సృష్టించిన ఆయన (అల్లాహ్) యందు భయ-భక్తులు కలిగి ఉండండి."[56]

قَالُوۡۤا اِنَّمَاۤ اَنۡتَ مِنَ الۡمُسَحَّرِيۡنَ ۙ ﴿185﴾

185. వారన్నారు: "నిశ్చయంగా, నీవు మంత్రజాలంతో వశపరచుకోబడ్డావు!

وَمَاۤ اَنۡتَ اِلَّا بَشَرٌ مِّثۡلُنَا وَاِنۡ نَّظُنُّكَ لَمِنَ الۡكٰذِبِيۡنَ ۚ ﴿186﴾

186. "నీవు కేవలం మా వంటి ఒక మానవుడవు మాత్రమే! నిశ్చయంగా, మేము నిన్ను అసత్యవాదులలో ఒకనిగా పరిగణిస్తున్నాము!

فَاَسۡقِطۡ عَلَيۡنَا كِسَفًا مِّنَ السَّمَآءِ اِنۡ كُنۡتَ مِنَ الصّٰدِقِيۡنَ ؕ ﴿187﴾

187. "నీవు సత్యవంతుడవే అయితే ఆకాశం యొక్క ఒక తునకను మాపై పడవేయి."

قَالَ رَبِّىۡۤ اَعۡلَمُ بِمَا تَعۡمَلُوۡنَ ﴿188﴾

188. (షు'ఐబ్) అన్నాడు: "మీరు చేసేది నా ప్రభువుకు బాగా తెలుసు!"

فَكَذَّبُوۡهُ فَاَخَذَهُمۡ عَذَابُ يَوۡمِ الظُّلَّةِ ؕ اِنَّهٗ كَانَ عَذَابَ يَوۡمٍ عَظِيۡمٍ ﴿189﴾

189. కాని, వారు అతనిని అసత్యవాదుడని తిరస్కరించారు, కావున, వారిపై ఛాయాకృత ఉపద్రవం (మేఘాల శిక్ష) వచ్చిపడింది. నిశ్చయంగా అదొక భయంకరమైన దినపు శిక్ష! [57]

اِنَّ فِىۡ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا كَانَ اَكۡثَرُهُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿190﴾

190. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించడం లేదు.

---

55) చూడండి, 7:86.

56) **జిబిలతున్:** అంటే చాలామంది లేక పెద్ద వర్గం అని అర్థం.

57) షు'ఐబ్ ('అ.స.) తెగవారి మీద మూడు రకాల శిక్షలు వచ్చాయి. 7:91లో భూకంపం, 11:94లో భయంకర ధ్వని, మరియు ఇక్కడ మేఘాల, రాళ్ళ వర్షపు శిక్ష అని, పేర్కొనబడ్డాయి. అంటే మూడురకాల శిక్షలు ఒకేసారి వచ్చాయన్నమాట. (ఇబ్నె-కసీ'ర్).

191. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వ శక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.[58]

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ﴿١٩١﴾

192. మరియు నిశ్చయంగా, ఇది సర్వ లోకాల ప్రభువు అవతరింపజేసిన (గ్రంథం).

وَاِنَّهٗ لَتَنْزِيْلُ رَبِّ الْعٰلَمِيْنَ ﴿١٩٢﴾

193. దీనిని విశ్వసనీయుడైన దైవదూత (*రూ'హుల్ అమీన్*) అవతరింపజేశాడు; [59]

نَزَلَ بِهِ الرُّوْحُ الْاَمِيْنُ ﴿١٩٣﴾

194. నీ హృదయం మీద, నీవు హెచ్చరిక చేసే వారిలో చేరిపోవాలని;

عَلٰى قَلْبِكَ لِتَكُوْنَ مِنَ الْمُنْذِرِيْنَ ﴿١٩٤﴾

195. స్పష్టమైన అరబ్బీ భాషలో! [60]

بِلِسَانٍ عَرَبِيٍّ مُّبِيْنٍ ﴿١٩٥﴾

---

58) దీనితో ఏడు గాథలు ముగుస్తున్నాయి. అన్నితరాల ప్రజలలో ఒకే విధమైన లక్షణాలు, స్వభావాలు ఉన్నాయి. వారంతా తమ సందేశహరుల సత్య సందేశాన్ని తిరస్కరించి వారిపై దౌర్జన్యాలు చేశారు. తమ తండ్రి-తాతల ధర్మాలను అవలంబించారు. 'నీ ప్రభువు శిక్షను తీసుకురా,' అన్నారు. చివరకు వారిపై శిక్ష అవతరింపజేయబడి నాశనం చేయబడ్డారు. వారి పరలోక శిక్ష నరకమే. ప్రతి కాలంలో కూడా చాలా మట్టుకు పేదవారూ, తక్కువ ఆర్థిక, సామాజిక స్థానాలకు చెందినవారే ప్రవక్త ('అ.స.) లను మొట్టమొదట అనుసరించారు. అందుకే స్వర్గంలో ఎక్కువగా ఇలాంటి వారే ఉంటారు.

59) ఏ విధంగానైతే పూర్వపు దైవప్రవక్త ('అ.స.) ల మీద జిబ్రీల్ ('అ.స.) ద్వారా దివ్యజ్ఞానం అవతరింపజేయబడిందో, అదేవిధంగా ము'హమ్మద్ ('స'అ.స.) పైన కూడా ఈ ఖుర్ఆన్ అవత రింపజేయబడింది. అతను ('స'అ.స.) నిరక్షరాస్యులయినా, పూర్వ ప్రవక్తల గాథలు వినిపించటమే ఖుర్ఆన్ దివ్యావతరణకు నిదర్శనం.

అర్-రూ'హుల్ అమీన్: నమ్మదగిన ఆత్మ, అంటే జిబ్రీల్ ('అ.స.).

60) చూడండి 14:4 ఇతర 'అరబ్ ప్రవక్త లు - ఇస్మా'యీల్, హూద్, 'సాలి'హ్ మరియు షు'ఐబ్ 'అలైహిముస్సలామ్‌లు. *హీబ్రూ* మరియు *అరమాయిక్* ప్రాచీన 'అరబ్బీ భాషలే! ఇతర దివ్య గ్రంథాలు ఆయా సంఘాల వారి కొరకు అవతరింపజేయబడి ఉండెను. 'అరబ్బీ భాషలో ఉన్న ఈ ఖుర్ఆన్ చిట్టచివరి దివ్యగ్రంథం మరియు ఆధునిక కాలంలో వచ్చింది. ఇప్పుడు భూగోళ మంతా ఒక గ్లోబల్ విల్లేజ్‌గా మారిపోయింది, కాబట్టి ఈ ఖుర్ఆన్ సర్వలోకవాసులకు మార్గ దర్శినిగా చివరి దివ్య గ్రంథంగా పంపబడింది. చూడండి, 7:158 , 25:1. ఈ ఖుర్ఆన్ >1400 సంవత్సరాలు గడిచినా దాని అసలు రూపంలో ఉండి, అందులో ఏ ఒక్క అక్షరపు మార్పు కూడా లేకుండా భద్రపరచబడింది. ఇది అల్లాహ్ (సు.త.) వాగ్దానం. అల్లాహ్ (సు.త.) ఇష్టంతో ఇది ఇప్పుడు ప్రపంచంలోని వివిధ భాషలలో అనువాదం చేయబడుతోంది. అల్లాహ్ (సు.త.) అనుగ్రహంతో సత్యాన్ని

وَإِنَّهُ لَفِي زُبُرِ الْأَوَّلِينَ ﴿196﴾

196. నిశ్చయంగా, దీని (ప్రస్తావన) పూర్వ దివ్య గ్రంథాలలో ఉంది.[61]

أَوَلَمْ يَكُن لَّهُمْ آيَةً أَن يَعْلَمَهُ عُلَمَاءُ بَنِي إِسْرَائِيلَ ﴿197﴾

197. ఇస్రాయీ'ల్ సంతతి వారిలోని విద్వాంసులకు[62] తెలిసి ఉండటం వారికొక సూచనగా సరిపోదా?

وَلَوْ نَزَّلْنَاهُ عَلَىٰ بَعْضِ الْأَعْجَمِينَ ﴿198﴾

198. ఒకవేళ మేము దీనిని 'అరబ్బేతరుల్లోంచి కొందరిపై అవతరింపజేసి ఉంటే!

فَقَرَأَهُ عَلَيْهِم مَّا كَانُوا بِهِ مُؤْمِنِينَ ﴿199﴾

199. అతను దానిని, వారికి చదివి వినిపించినా వారు దానిని విశ్వసించేవారు కాదు.[63]

كَذَٰلِكَ سَلَكْنَاهُ فِي قُلُوبِ الْمُجْرِمِينَ ﴿200﴾

200. ఈ విధంగా, మేము దీనిని (సత్య తిరస్కారాన్ని) అపరాధుల హృదయాలలో ప్రవేశపెడుతున్నాము.

لَا يُؤْمِنُونَ بِهِ حَتَّىٰ يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿201﴾

201. కఠిన శిక్షను చూడనంత వరకు వారు దీనిని విశ్వసించరు.

فَيَأْتِيَهُم بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿202﴾

202. అది వారికి తెలియకుండానే అకస్మాత్తుగా వచ్చిపడుతుంది.

فَيَقُولُوا هَلْ نَحْنُ مُنظَرُونَ ﴿203﴾

203. అప్పుడు వారంటారు: "ఏమీ? మాకు కొంత వ్యవధి ఇవ్వబడుతుందా?"[64]

أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ﴿204﴾

204. ఏమీ? మా శిక్ష శీఘ్రంగా రావలెనని వారు కోరుతున్నారా?[65]

అర్థం చేసుకోగల వారు, దీనిని అర్థంచేసుకొని, సత్య-ధర్మాన్ని (ఇస్లాంను) స్వీకరించి శాశ్వతంగా స్వర్గవాసానికి అర్హులయ్యే మార్గాన్ని అవలంబిస్తున్నారు.

61) ఈ ప్రస్తావన కొరకు చూడండి, 2:42 మరియు *ద్వితీయోపదేశ కాండము*-(Deuteronoy), 18:15,18 మరియు *యోహాను*-(John), 14:16.

62) ఉదా.: 'అబ్దుల్లాహ్ ఇబ్నె సలాం, క'అబ్ ఇబ్నె మాలిక్, ఇతర మదీనహ్ యూద విద్వాంసు లు ఈవిషయం తెలుసుకొని *ఇస్లాం* స్వీకరించారు. ఈ రోజువరకు కూడా ఎంతోమంది యూద, క్రైస్తవ హిందూ విద్వాంసులు, నాస్తికులు ఈ విషయం తెలుసుకొని *ఇస్లాం* స్వీకరిస్తున్నారు.

63) చూడండి, 41:44.

64) శిక్ష వచ్చిన తరువాత వ్యవధి ఇవ్వబడదు మరియు అప్పుడు చేసే పశ్చాత్తాపం కూడా అంగీకరించబడదు. చూడండి, 23:85.

65) ఈ శిక్ష కోరిన దానికి చూడండి, 6:57 మరియు 8:32.

أَفَرَءَيْتَ إِنْ مَّتَّعْنٰهُمْ سِنِيْنَ ﴿205﴾

205. చూశావా? మేము కొన్ని సంవత్సరాలు వారికి (ఈ జీవితంలో) సుఖ-సంతోషా లలతో గడిపే వ్యవధినిచ్చినా!

ثُمَّ جَآءَهُمْ مَّا كَانُوْا يُوْعَدُوْنَ ﴿206﴾

206. తరువాత వాగ్దానం చేయబడినది (శిక్ష) వారిపై వచ్చిపడింది.

مَآ أَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يُمَتَّعُوْنَ ﴿207﴾

207. అప్పుడు వారు సంపాదించింది వారికి ఏమాత్రం పనికి రాలేకపోయింది. [66]

وَمَآ أَهْلَكْنَا مِنْ قَرْيَةٍ إِلَّا لَهَا
مُنْذِرُوْنَ ﴿208﴾

208. మరియు మేము ఏ నగరాన్ని కూడా నాశనం చేయలేదు, హెచ్చరిక చసే,

ذِكْرٰى ۛ وَمَا كُنَّا ظٰلِمِيْنَ ﴿209﴾

209. హితబోధ *చేసే వారిని (ప్రవక్తలను) పంపనిదే!* మేము అన్యాయము చేసేవారము కాము. [67]

وَمَا تَنَزَّلَتْ بِهِ الشَّيٰطِيْنُ ﴿210﴾

210. మరియు దీనిని (ఈ దివ్యగ్రంథాన్ని) తీసుకొని *షై'తానులు* దిగలేదు.

وَمَا يَنْۢبَغِيْ لَهُمْ وَمَا يَسْتَطِيْعُوْنَ ﴿211﴾

211. మరియు అది వారికి తగినది కాదు; వారది చేయలేరు.

إِنَّهُمْ عَنِ السَّمْعِ لَمَعْزُوْلُوْنَ ﴿212﴾

212. వాస్తవానికి, వారు దీనిని వినకుండా దూరంగా ఉంచబడ్డారు.

فَلَا تَدْعُ مَعَ اللّٰهِ إِلٰهًا أٰخَرَ
فَتَكُوْنَ مِنَ الْمُعَذَّبِيْنَ ﴿213﴾

213. కావున అల్లాహ్‌తో పాటు మరొక ఆరాధ్య దైవాన్ని వేడుకోకు, అలాచేస్తే నీవు కూడా శిక్షింపబడే వారిలో చేరిపోతావు.

وَأَنْذِرْ عَشِيْرَتَكَ الْأَقْرَبِيْنَ ﴿214﴾

214. మరియు నీ దగ్గరి బంధువులను హెచ్చరించు;

وَاخْفِضْ جَنَاحَكَ لِمَنِ اتَّبَعَكَ
مِنَ الْمُؤْمِنِيْنَ ﴿215﴾

215. విశ్వసించి నిన్ను అనుసరించే వారిపై నీ కనికరపు రెక్కలను చాపు. [68]

---

66) చూడండి, 2:96.

67) చూడండి, 6:131, 15:4, 20:134, 17:15, 28:59 అల్లాహ్ (సు.త.), హెచ్చరిక చేయటానికి ప్రవక్త (అలైహిమ్.స.)లను పంపనిదే ఏ సమాజాన్ని కూడా నాశనం చేయలేదు. వంకర అక్షరాలలో ఉన్నపదాలు ఈ రెండు ఆయాతును కలుపుచున్నవి.

68) చూడండి, 17:24.

فَإِنْ عَصَوْكَ فَقُلْ إِنِّي بَرِيٓءٌ مِّمَّا تَعْمَلُونَ ﴿216﴾

216. ఒకవేళ వారు నీ పట్ల అవిధేయత చూపితే వారితో అను: "మీరు చేసే కార్యాలకు నేను బాధ్యుడను కాను."

وَتَوَكَّلْ عَلَى الْعَزِيزِ الرَّحِيمِ ﴿217﴾

217. మరియు ఆ సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత మీద నమ్మకం ఉంచుకో!

الَّذِي يَرٰىكَ حِينَ تَقُومُ ﴿218﴾

218. ఆయన నీవు నిలిచినపుడు, నిన్ను చూస్తున్నాడు. [69]

وَتَقَلُّبَكَ فِي السّٰجِدِينَ ﴿219﴾

219. మరియు సాష్టాంగం (సజ్దా) చేసే వారితో, నీ కదలికను కూడా!

إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿220﴾

220. నిశ్చయంగా, ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

هَلْ أُنَبِّئُكُمْ عَلٰى مَنْ تَنَزَّلُ الشَّيٰطِينُ ﴿221﴾

221. షైతాన్‌లు ఎవరిపై దిగుతారో నేను మీకు తెలుపనా?

تَنَزَّلُ عَلٰى كُلِّ أَفَّاكٍ أَثِيمٍ ﴿222﴾

222. వారు అసత్యవాదులు, పాపాత్ములు అయిన ప్రతి ఒక్కరిపై దిగుతారు;

يُلْقُونَ السَّمْعَ وَأَكْثَرُهُمْ كٰذِبُونَ ﴿223﴾

223. గాలి వార్తలను చెవులలో ఊదుతారు;[70] మరియు వారిలో చాలా మంది అసత్య వాదులే!

وَالشُّعَرَآءُ يَتَّبِعُهُمُ الْغَاوُونَ ﴿224﴾

224. మరియు **మార్గభ్రష్టులే కవులను అనుసరిస్తారు.** [71]

---

69) కొందరు వ్యాఖ్యాతలు: "నీవు *నమా'జ్‌లో* నిలిచినప్పుడు." అని, అన్నారు.

70) అంటే ఆ *'షైతానులు* తమను వినేవారి చెవులలో వినీవినని బూటకపు మాటలను ఊదుతారు.

71) చూ. 36:69. ఆ కాలపు కొందరు 'అరబ్బులు ఈఖుర్ఆన్‌ను ము'హమ్మద్ ('స'అ.స.) రచించిన కవితగా అపోహపడ్డారు. అందుకే ఈ *ఆయత్‌లో* కవులను అనుసరించే వారు మార్గ భ్రష్టులని అల్లాహ్ (సు.త.) విశదీకరించాడు. ఈ ఖుర్ఆన్ దివ్యజ్ఞానం (*వ'హీ*) కాబట్టి ఖుర్ఆన్ లో: *"దీనివంటి ఒక్క సూరహ్ నయినా మీరంతా కలిసి రచించి తీసుకురండి."* అని సవాలు (Challenge) చేయబడింది. కాని ఇంతవరకు ఎవ్వరుకూడా దానిని పూర్తిచేయలేకపోయారు.

اَلَمْ تَرَ اَنَّهُمْ فِيْ كُلِّ وَادٍ يَّهِيْمُوْنَ ﴿225﴾

225. ఏమీ? నీకు తెలియదా (చూడటం లేదా)? నిశ్చయంగా, వారు (కవులు) ప్రతి లోయలో (ప్రాంతంలో) ఎలా తచ్చాడుతూ తిరుగుతూ ఉంటారో! [72]

وَاَنَّهُمْ يَقُوْلُوْنَ مَا لَا يَفْعَلُوْنَ ﴿226﴾

226. మరియు నిశ్చయంగా, వారు చేయని దానిని చెప్పుకుంటారని;

اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَذَكَرُوا اللّٰهَ كَثِيْرًا وَّانْتَصَرُوْا مِنْۢ بَعْدِ مَا ظُلِمُوْا ؕ وَسَيَعْلَمُ الَّذِيْنَ ظَلَمُوْۤا اَيَّ مُنْقَلَبٍ يَّنْقَلِبُوْنَ ﴿227﴾

227. కాని, (వారిలో) విశ్వసించి, సత్కార్యాలు చేస్తూ, అల్లాహ్‌ను అమితంగా స్మరించే వారూ మరియు – తమకు అన్యాయం జరిగినప్పుడే – ప్రతీకార చర్య తీసుకునే వారు అలాంటి వారు కారు! [73] అన్యాయం చేసే వారు తమ పర్యవసానం ఏమిటో త్వరలో తెలుసుకోగలరు. (3/4)

*****

72) కవులు చాలా మట్టుకు ఊహాగానాలే చేస్తుంటారు. కాబట్టి కవిత్వంలో స్వవిరుద్ధమైన వ్యాఖ్యానాలు ఉంటాయి. వారి వివరణ లక్ష్యంలేనిది, భ్రమింపజేసేది. కాని ఖుర్ఆన్ మానవులను సత్య మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేయటానికి అవతరింప జేయబడింది. అల్లాహ్ (సు.త.), మానవుని సృష్టికర్త అవతరింపజేసిన మానవుని యొక్క నిర్దేశక గ్రంథమే (Opration Manual) ఈ ఖుర్ఆన్. ఇది మానవునికి మార్గదర్శిని.

73) ఇక్కడ ఆ కవులకే, కవిత్వం చేసే అనుమతి ఇవ్వబడింది, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో మరియు అల్లాహ్ (సు.త.)ను అమితంగా ప్రార్థిస్తారో మరియు ఊహాగానాలు చేయక **సత్యాధారంపై కవిత్వం చేస్తారో**! ఉదాహరణకు: **'హస్సాన్ బిన్ సా'బిత్** (ర'ది.'అ.), తన కవిత్వంలో సత్య-తిరస్కారుల కవిత్వానికి తగిన జవాబు ఇచ్చేవారు. దైవప్రవక్త ('స'అ.స.) అతనితో అనేవారు: *'ఈ సత్య-తిరస్కారులకు జవాబివ్వు, జిబ్రీల్ (అ.స.) నీకు తోడ్పడు గాక!'* ('స'హీ'హ్ బు'ఖారీ). దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సత్య-తిరస్కారులకు జవాబివ్వటానికి, సత్యాధారంగా చేసే కవిత్వం మరియు సత్యాన్ని, *తౌహీద్‌ను* మరియు *సున్నత్‌ను* స్థాపించటానికి చేసే కవిత్వం ధర్మసమ్మతమైనదే! ***

27. సూరహ్ అన్-నమ్ల్

سُورَةُ النَّمْلِ

నమ్‌లున్: **చీమలు**. ఈ *సూరహ్‌లో* **చీమల** సంభాషణ **18వ** *ఆయత్‌లో* పేర్కొన బడింది కావున దీనికి ఈ పేరు ఇవ్వబడింది. దీని మరొక పేరు **'తా-సీన్.** ఇది **మొదటి** *ఆయత్‌లో* ఉంది. ఇందులో **93** *ఆయాతులు* ఉన్నాయి. ఈ *సూరహ్* 26వ *సూరహ్* తరువాత మధ్య **మక్కహ్** కాలంలో అవతరింపజేయబడింది. ఈ వరుసలోని **3** (26-28) *సూరాహ్*‌లలో ఇది **2**వది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

1. * *'తా-సీన్.* ఇవి దివ్యఖుర్ఆన్ ఆయతులు - మరియు ఇవి స్పష్టమైన గ్రంధానికి చెందినవి. [1]

طٰسٓ ۚ تِلۡكَ اٰيٰتُ الۡقُرۡاٰنِ وَكِتَابٍ مُّبِيۡنٍ ①

2. విశ్వాసులకు మార్గదర్శకత్వం మరియు శుభవార్తగా!

هُدًى وَّبُشۡرٰى لِلۡمُؤۡمِنِيۡنَ ②

3. వారు *నమా'జ్‌ను* నెలకొల్పుతారు, విధి దానం (*'జకాత్*) ఇస్తారు మరియు వారు పరలోకముపై విశ్వాసముంచుతారు!

الَّذِيۡنَ يُقِيۡمُوۡنَ الصَّلٰوةَ وَيُؤۡتُوۡنَ الزَّكٰوةَ وَهُمۡ بِالۡاٰخِرَةِ هُمۡ يُوۡقِنُوۡنَ ③

4. నిశ్చయంగా, ఎవరైతే పరలోకమును విశ్వసించరో, వారికి మేము వారి చేష్టను ఆకర్షణీయమైనవిగా చేశాము. అందువల్ల వారు అంధులవలే దారి తప్పి తిరుగుతూ ఉంటారు. [2]

اِنَّ الَّذِيۡنَ لَا يُؤۡمِنُوۡنَ بِالۡاٰخِرَةِ زَيَّنَّا لَهُمۡ اَعۡمَالَهُمۡ فَهُمۡ يَعۡمَهُوۡنَ ④

5. ఇలాంటి వారికి చెడ్డ శిక్ష ఉంది. మరియు చివరకు వారే ఎక్కువగా నష్టపోయే వారు.

اُولٰٓـئِكَ الَّذِيۡنَ لَهُمۡ سُوۡٓءُ الۡعَذَابِ وَهُمۡ فِى الۡاٰخِرَةِ هُمُ الۡاَخۡسَرُوۡنَ ⑤

---

1) ఇటువంటి *ఆయత్* కొరకు చూడండి, 12:1.

2) పరలోక జీవితాన్ని నమ్మనివారు తమ భౌతిక మరియు ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత నిస్తారు. కాబట్టి వారికి వారి దుష్టచేష్టలు ఆకర్షణీయమైనవిగా కనిపిస్తాయి. దానివల్ల వారు మరింత మార్గభ్రష్టత్వంలో పడిపోతారు. జిన్నాతులకు మరియు మానవులకు, సత్యా-సత్యాలనూ, మంచి-చెడులనూ గుర్తించే విచక్షణా శక్తి ఇవ్వబడింది కాబట్టి వారు తమ కర్మలకు తామే బాధ్యులవుతారు. అల్లాహ్ (సు.త.) తనను తాను సరిదిద్దుకోవటానికి ప్రయత్నించేవానికే సన్మార్గం చూపుతాడు. మరియు బుద్ధిపూర్వకంగా దుర్మార్గాన్ని అవలంబించేవాడిని, వాడి దుర్మార్గంలో వదులుతాడు. చూడండి, 2:7.

وَاِنَّكَ لَتُلَقَّى الْقُرْاٰنَ مِنْ لَّدُنْ حَكِيْمٍ عَلِيْمٍ ⑥

6. మరియు (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా నీవు ఈ ఖుర్ఆన్‌ను, మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు అయిన, ఆయన (అల్లాహ్) నుండి పొందుతున్నావు.

اِذْ قَالَ مُوْسٰى لِاَهْلِهٖۤ اِنِّيْۤ اٰنَسْتُ نَارًا ؕ سَاٰتِيْكُمْ مِّنْهَا بِخَبَرٍ اَوْ اٰتِيْكُمْ بِشِهَابٍ قَبَسٍ لَّعَلَّكُمْ تَصْطَلُوْنَ ⑦

7. (జ్ఞాపకం చేసుకోండి!) మూసా తన ఇంటి వారితో: "నిశ్చయంగా, నాకు ఒక అగ్ని కనిపిస్తోంది. [3] నేను దాని (అక్కడి) నుండి మీ వద్దకు ఏదైనా వార్తను తీసుకువస్తాను లేదా మీరు (చలి) కాచుకోవడానికి మండే కొరివినైనా తీసుకువస్తాను." అని, అన్నాడు.

فَلَمَّا جَآءَهَا نُوْدِيَ اَنْۢ بُوْرِكَ مَنْ فِي النَّارِ وَمَنْ حَوْلَهَا ؕ وَسُبْحٰنَ اللّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ⑧

8. కాని అతడు అక్కడికి చేరినప్పుడు ఒక ధ్వని ఇలా వినిపించింది: "ఈ అగ్నిలో ఉన్న వానికీ మరియు దాని పరిసరాలలో ఉన్న వానికీ శుభాలు కలుగు గాక! సర్వ లోకాలకు ప్రభువైన, అల్లాహ్ పరమ పవిత్రుడు.

يٰمُوْسٰۤى اِنَّهٗۤ اَنَا اللّٰهُ الْعَزِيْزُ الْحَكِيْمُ ⑨

9. "ఓ మూసా! నిశ్చయంగా సర్వశక్తుణ్ణి, మహా వివేకవంతుణ్ణి అయిన, అల్లాహ్‌ను నేనే!

وَاَلْقِ عَصَاكَ ؕ فَلَمَّا رَاٰهَا تَهْتَزُّ كَاَنَّهَا جَآنٌّ وَّلّٰى مُدْبِرًا وَّلَمْ يُعَقِّبْ ؕ يٰمُوْسٰى لَا تَخَفْ ۫ اِنِّيْ لَا يَخَافُ لَدَيَّ الْمُرْسَلُوْنَ ۖۗ ⑩

10. "నీ చేతి కర్రను పడవేయి!" అతను దానిని (పడవేసి) చూశాడు. అది పామువలె కదల సాగింది. [4] అతను వెనుదిరిగి చూడకుండా పరుగెత్తసాగాడు. (అల్లాహ్ అన్నాడు): "ఓ మూసా! భయపడకు [5] నిశ్చయంగా, నా సన్నిధిలో సందేశహరులకు ఎలాంటి భయం ఉండదు.

اِلَّا مَنْ ظَلَمَ ثُمَّ بَدَّلَ حُسْنًۢا بَعْدَ سُوْٓءٍ فَاِنِّيْ غَفُوْرٌ رَّحِيْمٌ ⑪

11. "కాని ఎవడైనా తప్పుచేస్తే తప్ప! ఆ తరువాత అతడు దానికి (దుష్కార్యానికి)

---

3) చూడండి, 20:10.

4) చూడండి, 20:17-21.

5) దీనితో తెలిసేదేమిటంటే ప్రవక్తలకు అగోచర జ్ఞానముండదు. వారు కూడా సాధారణ మానవులవలే భయపడవచ్చు!

బదులుగా మంచి పని (సత్కార్యం) చేస్తే! [6] నిశ్చయంగా నేను క్షమించేవాడను, కరుణాప్రదాతను.

12. "ఇక ని చేతిని ని చంకలో (జేబులో) పెట్టి (తీయి), అది ఎలాంటి లోపంలే కుండా తెల్లగా (ప్రకాశిస్తూ) బయటికివస్తుంది.[7] ఈ తొమ్మిది అద్భుత సూచనలు (*ఆయాత్*) తీసుకొని నీవు ఫిర్'ఔన్ మరియు అతని జాతి వారి వద్దకు వెళ్ళు.[8] నిశ్చయంగా వారు అవిధేయులై పోయారు!"

وَأَدْخِلْ يَدَكَ فِي جَيْبِكَ تَخْرُجْ بَيْضَاءَ مِنْ غَيْرِ سُوءٍ فِي تِسْعِ آيَاتٍ إِلَىٰ فِرْعَوْنَ وَقَوْمِهِ إِنَّهُمْ كَانُوا قَوْمًا فَاسِقِينَ ⑫

13. కాని వారి ముందుకు మా ప్రత్యక్ష సూచనలు వచ్చినపుడు వారు: "ఇది స్పష్టమైన మాయాజాలమే!" అని అన్నారు.[9]

فَلَمَّا جَاءَتْهُمْ آيَاتُنَا مُبْصِرَةً قَالُوا هَٰذَا سِحْرٌ مُبِينٌ ⑬

14. మరియు వారి హృదయాలు వాటిని అంగీకరించినా వారు అన్యాయంగా అహంకారంతో తిరస్కరించారు. ఇక చూడు ఆ దౌర్జన్యపరుల గతి ఏమయి పోయిందో!

وَجَحَدُوا بِهَا وَاسْتَيْقَنَتْهَا أَنْفُسُهُمْ ظُلْمًا وَعُلُوًّا فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِينَ ⑭

15. మరియు నిశ్చయంగా, మేము దావూద్ మరియు సులైమాన్‌లకు జ్ఞానాన్ని ప్రసాదించాము. [10] వారిద్దరు అన్నారు: "విశ్వాసులైన తన అనేక దాసులలో, మా ఇద్దరికి ఘనతను ప్రసాదించిన ఆ అల్లాహ్‌కే సర్వ స్తోత్రాలు!"

وَلَقَدْ آتَيْنَا دَاوُودَ وَسُلَيْمَانَ عِلْمًا وَقَالَا الْحَمْدُ لِلَّهِ الَّذِي فَضَّلَنَا عَلَىٰ كَثِيرٍ مِنْ عِبَادِهِ الْمُؤْمِنِينَ ⑮

---

6) ఒకడు పాపం చేసి, దాని తరువాత హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడి క్షమాభిక్ష వేడు కుంటే అల్లాహ్ (సు.త.) అతనిని క్షమించవచ్చు! బహుశా మూసా ('అ.స.) వల్ల అనుకోకుండా జరిగిన ఫిర్'ఔన్ జాతివాని హత్య గురించి ఈ *ఆయత్* చెబుతోంది. చూ. 28:15-17.
7) చూడండి, 7:108.
8) ఆ **తొమ్మిది** అద్భుత సంకేతాల కొరకు చూడండి, 17:101.
9) చూడండి, 10:76.
10) జ్ఞానం: అల్లాహ్ (సు.త.) తన ప్రవక్తలకు ప్రసాదించే గొప్ప బహుమానం.

شاهين 2009/1/26/بروفة أولى عربي_بروفة ثانية تلغو/A-19 Para A-T.doc

16. మరియు సులైమాన్, దావూద్‌కు వారసుడయ్యాడు. [11] మరియు అతను (సులైమాన్) అన్నాడు: "ఓ ప్రజలారా! మాకు పక్షుల భాష నేర్పబడింది. మరియు మాకు ప్రతి వస్తువు ఒసంగబడింది. నిశ్చయంగా, ఇది ఒక స్పష్టమైన (అల్లాహ్) అనుగ్రహమే!"

وَوَرِثَ سُلَيۡمٰنُ دَاوٗدَ وَقَالَ يٰۤاَيُّهَا
النَّاسُ عُلِّمۡنَا مَنۡطِقَ الطَّيۡرِ
وَاُوۡتِيۡنَا مِنۡ كُلِّ شَىۡءٍ ؕ اِنَّ هٰذَا
لَهُوَ الۡفَضۡلُ الۡمُبِيۡنُ ⑯

17. మరియు సులైమాన్ కొరకు జిన్నాతుల,[12] మానవుల మరియు పక్షుల సైన్యాలు సమీకరించబడ్డాయి. అవన్నీ (వేర్వేరుగా) వివిధ జట్లుగా మోహరించ బడ్డాయి!

وَحُشِرَ لِسُلَيۡمٰنَ جُنُوۡدُهٗ مِنَ الۡجِنِّ
وَالۡاِنۡسِ وَالطَّيۡرِ فَهُمۡ يُوۡزَعُوۡنَ ⑰

18. చివరకు వారు చీమల లోయకు (కనుమకు) చేరుకున్నప్పుడు ఒక చీమ ఇలా అన్నది: "ఓ చీమల్లారా! మీరు మీ ఇండ్లలోకి ప్రవేశించండి, లేకపోతే సులైమాన్ మరియు అతని సైనికులు – వారికి తెలియకుండానే – మిమ్మల్ని నలిపివేయ వచ్చు!" [13]

حَتّٰۤى اِذَاۤ اَتَوۡا عَلٰى وَادِ النَّمۡلِ ۙ
قَالَتۡ نَمۡلَةٌ يّٰۤاَيُّهَا النَّمۡلُ ادۡخُلُوۡا
مَسٰكِنَكُمۡ ۚ لَا يَحۡطِمَنَّكُمۡ
سُلَيۡمٰنُ وَجُنُوۡدُهٗ ۙ وَهُمۡ لَا
يَشۡعُرُوۡنَ ⑱

19. (సులైమాన్) దాని మాటలకు చిరునవ్వు నవ్వి ఇలా అన్నాడు: "ఓ నా ప్రభూ! నీవు నన్ను – నాకూ మరియు నా తల్లి-దండ్రులకు చూపిన అనుగ్రహాలకు – కృతజ్ఞత తెలిపేవానిగా, [14] మరియు నీకు నచ్చే సత్కార్యాలు చేసేవానిగా, ప్రోత్సాహ పరుచు. మరియు నన్ను నీ కారుణ్యంతో

فَتَبَسَّمَ ضَاحِكًا مِّنۡ قَوۡلِهَا وَقَالَ
رَبِّ اَوۡزِعۡنِىۡۤ اَنۡ اَشۡكُرَ نِعۡمَتَكَ
الَّتِىۡۤ اَنۡعَمۡتَ عَلَىَّ وَعَلٰى وَالِدَىَّ وَاَنۡ
اَعۡمَلَ صَالِحًا تَرۡضٰٮهُ وَاَدۡخِلۡنِىۡ
بِرَحۡمَتِكَ فِىۡ عِبَادِكَ الصّٰلِحِيۡنَ ⑲

---

11) అంటే ప్రవక్త పదవి యొక్క వారసత్వం. ఎందు కంటే దావూద్ ('అ.స.)కు ఇతర కుమారులుండిరి. కాని వారు ప్రవక్తలు కాలేదు. ప్రవక్త ('అ.స.)లు వదలి పోయిన ధన సంపత్తులు **'సదఖహ్'** అంటే దానాలుగా పరిగణింపబడతాయి. ('స'హీ'హ్ బు'ఖారీ).

12) ఖుర్ఆన్ అవతరణాక్రమంలో 114:6లో మొదటిసారి *జిన్నాతుల* పేరు వచ్చింది.

13) దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సులైమాన్ ('అ.స.)కు పశు-పక్షుల భాషలు అర్థమయ్యేవి. కాని అతనికి అగోచర జ్ఞానం లేదు. అల్లాహ్ (సు.త.) తప్ప మరెవ్వరికీ అగోచర జ్ఞానముండదు. ఈ విషయం ముందు రాబోయే వడ్రంగి పిట్ట కథవల్ల తెలుస్తోంది.

14) చూడండి, 38:31-33.

وَتَفَقَّدَ الطَّيْرَ فَقَالَ مَا لِيَ لَآ أَرَى الْهُدْهُدَ أَمْ كَانَ مِنَ الْغَآئِبِينَ ⑳

لَأُعَذِّبَنَّهُۥ عَذَابًا شَدِيدًا أَوْ لَأَاذْبَحَنَّهُۥٓ أَوْ لَيَأْتِيَنِّي بِسُلْطَٰنٍ مُّبِينٍ ㉑

فَمَكَثَ غَيْرَ بَعِيدٍ فَقَالَ أَحَطتُّ بِمَا لَمْ تُحِطْ بِهِۦ وَجِئْتُكَ مِن سَبَإٍۭ بِنَبَإٍ يَقِينٍ ㉒

إِنِّي وَجَدتُّ امْرَأَةً تَمْلِكُهُمْ وَأُوتِيَتْ مِن كُلِّ شَيْءٍ وَلَهَا عَرْشٌ عَظِيمٌ ㉓

وَجَدتُّهَا وَقَوْمَهَا يَسْجُدُونَ لِلشَّمْسِ مِن دُونِ اللَّهِ وَزَيَّنَ

సద్వర్తనులైన నీ దాసులలో చేర్చుకో!" [15]

20. మరియు (ఒక రోజు) అతను పక్షులను పరిశీలిస్తూ ఇలా అన్నాడు: "ఏమిటీ నాకు వడ్రంగి పిట్ట (*హుద్‌హుద్*) కనిపించడం లేదే! అది ఎటు అదృశ్యమై పోయింది?

21. "నేను దానిని కఠినంగా శిక్షిస్తాను. లేదా దానిని కోసివేస్తాను, అది నాకు సరైన కారణం చూపితేనే తప్ప!"

22. ఆ తరువాత ఎంతో సేపు గడవకముందే అది వచ్చి ఇలా అన్నది: "నీకు తెలియని విషయమొకటి నేను తెలుసుకొని వచ్చాను. నేను *సబా'* నుండి ఒక నమ్మకమైన వార్తను నీ కొరకు తెచ్చాను. [16]

23. "నిశ్చయంగా, నేను అక్కడ ఒక స్త్రీని చూశాను. ఆమె వారిపై (రాణిగా) పరిపాలన చేస్తుంది. ఆమెకు ప్రతి వస్తువు ఒసంగబడి ఉంది. ఆమె దగ్గర ఒక గొప్ప సింహాసనం ఉంది.

24. "మరియు నేను ఆమెను మరియు ఆమె జాతి వారిని అల్లాహ్‌ను వదలి సూర్యునికి సాష్టాంగం (*సజ్దా*) చేయటం

---

15) దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సద్వర్తనులైన విశ్వాసులకే స్వర్గం లభిస్తుంది. మరియు ఎవడు కూడా అల్లాహ్ (సు.త.) అనుగ్రహం లేనిదే స్వర్గంలో ప్రవేశించలేడు. దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: 'మీరు సన్మార్గం మీద మరియు సత్యం మీద ఉండండి. మరియు జ్ఞాపకముంచుకోండి. ఏ వ్యక్తి కూడా కేవలం తన సత్కార్యాల వల్లనే స్వర్గాన్ని పొందలేడు.' అప్పుడు అనుచరు (ర'ది. 'అన్హుమ్)లు అన్నారు: 'ఓ సందేశహరుడా ('స'అ.స.)! మీరు కూడానా?' అతను జవాబిచ్చారు: 'అవును నేను కూడా! అల్లాహ్ (సు.త.) కరుణించేవరకు నేను కూడా స్వర్గంలో ప్రవేశించలేను.' ('స. బు'ఖారీ, నం. 6467, 'స. ముస్లిం, 217).

16) చూ. 34:15. సబా' ఒక ప్రఖ్యాత వ్యక్తి పేరు మీద, ఒక తెగ, ఒక పట్టణం మరియు దేశపు పేరు పెట్టబడింది. అది యమన్ ప్రాంతంలో ఉండేది. అది *మ'అరిబె యమన్* అనే పేరుతో కూడా పిలువబడింది. ఆ సమయంలో దాని పాలకురాలు (రాణి) ఒక స్త్రీ. ఆమె పేరు బిల్ఖీస్, అని అంటారు. దాని రాజధాని **మ'అరిబ్**. వారు సూర్యుణ్ణి పూజించేవారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيْلِ فَهُمْ لَا يَهْتَدُوْنَ ﴿24﴾

చూశాను మరియు షై'తాన్ వారికర్మలను, వారికి మంచివిగా తోచేటట్లుచేశాడు. కావున వారిని సన్మార్గం నుండి నిరోధించాడు కాబట్టి వారు సన్మార్గం పొందలేక పోయారు.

اَلَّا يَسْجُدُوْا لِلّٰهِ الَّذِىْ يُخْرِجُ الْخَبْءَ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ وَيَعْلَمُ مَا تُخْفُوْنَ وَمَا تُعْلِنُوْنَ ﴿25﴾

25. "అందుకే వారు – ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ దాగివున్న వాటిని బయటికి తీసే వాడూ మరియు మీరు దాచే వాటినీ మరియు వ్యక్తపరిచే వాటినీ ఎరుగువాడూ అయిన – అల్లాహ్‌కు **సాష్టాంగం (సజ్దా)** చేయటం లేదు.

اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيْمِ ۩ ﴿26﴾

26. "అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయనే సర్వోత్తమమైన సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు." **(7/8)** (సజ్దా-9)

قَالَ سَنَنْظُرُ اَصَدَقْتَ اَمْ كُنْتَ مِنَ الْكٰذِبِيْنَ ﴿27﴾

27. * (సులైమాన్) అన్నాడు: "నీవు సత్యం పలుకుతున్నావో, లేదా అబద్ధాలాడే వారిలో చేరినవాడవో, మేము ఇప్పుడే చూస్తాము.

اِذْهَبْ بِّكِتٰبِىْ هٰذَا فَاَلْقِهْ اِلَيْهِمْ ثُمَّ تَوَلَّ عَنْهُمْ فَانْظُرْ مَاذَا يَرْجِعُوْنَ ﴿28﴾

28. నా ఈ ఉత్తరం తీసుకొని పో! దీనిని వారివద్ద పడవేయి, తరువాత వారి నుండి ఒక వైపుకు తొలగిపోయి వారేమి సమాధాన మిస్తారో చూడు."

قَالَتْ يٰۤاَيُّهَا الْمَلَؤُا اِنِّىْۤ اُلْقِىَ اِلَىَّ كِتٰبٌ كَرِيْمٌ ﴿29﴾

29. (రాణి) అన్నది: "ఓ నా ఆస్థాన నాయకులారా! ఇదిగో నా వైపుకు ఒక గౌరవనీయమైన ఉత్తరం పంపబడింది.

اِنَّهٗ مِنْ سُلَيْمٰنَ وَاِنَّهٗ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴿30﴾

30. "నిశ్చయంగా, ఇది సులైమాన్ దగ్గర నుండి వచ్చింది. మరియు ఇది: '**అనంత కరుణా మయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో,**' ప్రారంభించ బడింది."

اَلَّا تَعْلُوْا عَلَىَّ وَاْتُوْنِىْ مُسْلِمِيْنَ ﴿31﴾

31. "(ఇందులో ఇలా వ్రాయబడి ఉంది): 'నాపై ఆధిక్యతను చూపకండి. నా సన్నిధిలోకి ముస్లింలు (అల్లాహ్ కు విధేయులు) అయి

شاهين 2009/1/26/بروفة أولى عربي_بروفة ثانية تلغو/A-19 Para A-T.doc

రండి.' " 17

32. (రాణి) అన్నది: "ఓ నాయకులారా! ఈ విషయంలో మీరు నాకు సలహా ఇవ్వండి. నేను ఏ విషయంలోనూ, మీరు లేనిదే ఎలాంటి నిర్ణయం తీసుకోనే!"

33. వారిలా జవాబిచ్చారు: "మనం చాలా బలవంతులము. మరియు గొప్ప యుద్ధ నిపుణులం, కాని నిర్ణయం మాత్రం నీదే! కావున, నీవు ఏమి ఆజ్ఞాపించదలచు కున్నావో ఆలోచించు!"

34. (రాణి) అన్నది: "రాజులు ఏ దేశంలో నైనా జొరబడినప్పుడు, వారందులో కల్లోలం రేకెత్తిస్తారు మరియు అక్కడి గౌరవనీయులైన ప్రజలను అవమానపరుస్తారు. వీరు కూడా అదేవిధంగా చేయవచ్చు!

35. "కావున నేను తప్పక, వారి వద్దకు ఒక కానుకను పంపుతాను. ఆ తరువాత నా దూతలు ఏమి జవాబు తెస్తారో చూస్తాను."

36. (రాయబారులు) సులైమాన్ వద్దకు వచ్చి నపుడు, అతను అన్నాడు: "ఏమీ? మీరు నాకు ధన సహాయం చేయదలచారా? అల్లాహ్ నాకు ఇచ్చింది, మీకు ఇచ్చిన దాని కంటే ఎంతో ఉత్తమమైనది, ఇక మీ కానుకతో మీరే సంతోషపడండి!"

37. (సులైమాన్ అన్నాడు): "నీవు వారి వద్దకు తిరిగి పో! మేము వారిపైకి గొప్ప సేనలతో వస్తాము. వారు వాటిని ఎదిరించ జాలరు. మేము వారిని పరాభవించి అచ్చటి

قَالَتۡ يٰۤاَيُّهَا الۡمَلَؤُا اَفۡتُوۡنِىۡ فِىۡۤ اَمۡرِىۡ‌ۚ مَا كُنۡتُ قَاطِعَةً اَمۡرًا حَتّٰى تَشۡهَدُوۡنِ ﴿32﴾

قَالُوۡا نَحۡنُ اُولُوۡا قُوَّةٍ وَّاُولُوۡا بَاۡسٍ شَدِيۡدٍ ۙ وَّالۡاَمۡرُ اِلَيۡكِ فَانْظُرِىۡ مَاذَا تَاۡمُرِيۡنَ ﴿33﴾

قَالَتۡ اِنَّ الۡمُلُوۡكَ اِذَا دَخَلُوۡا قَرۡيَةً اَفۡسَدُوۡهَا وَجَعَلُوۡۤا اَعِزَّةَ اَهۡلِهَاۤ اَذِلَّةً‌ ۚ وَكَذٰلِكَ يَفۡعَلُوۡنَ ﴿34﴾

وَاِنِّىۡ مُرۡسِلَةٌ اِلَيۡهِمۡ بِهَدِيَّةٍ فَنٰظِرَةٌ ۢ بِمَ يَرۡجِعُ الۡمُرۡسَلُوۡنَ ﴿35﴾

فَلَمَّا جَآءَ سُلَيۡمٰنَ قَالَ اَتُمِدُّوۡنَنِ بِمَالٍ فَمَاۤ اٰتٰٮنِۦَ اللّٰهُ خَيۡرٌ مِّمَّاۤ اٰتٰٮكُمۡ‌ۚ بَلۡ اَنۡتُمۡ بِهَدِيَّتِكُمۡ تَفۡرَحُوۡنَ ﴿36﴾

اِرۡجِعۡ اِلَيۡهِمۡ فَلَنَاۡتِيَنَّهُمۡ بِجُنُوۡدٍ لَّا قِبَلَ لَهُمۡ بِهَا وَلَنُخۡرِجَنَّهُمۡ مِّنۡهَاۤ اَذِلَّةً وَّهُمۡ صٰغِرُوۡنَ ﴿37﴾

---

17) *సబా'*వాసులు అల్లాహ్ (సు.త.)ను వదలి సూర్యుణ్ణి పూజించేవారు. (*ఆయాత్‌లు* 24-25) కావున సులైమాన్ ('అ.స.) ఒక ప్రవక్త కాబట్టి వారిని అల్లాహ్ (సు.త.)కు విధేయులవ టానికి ఆహ్వానించారు. (చూ. 44:19) ఇదేవిధంగా మహాప్రవక్త ముహమ్మద్ ('స'అ.స.) కూడా తమ కాలపు రాజులను ఇస్లాం స్వీకరించటానికి, ఆహ్వాన పత్రాలు పంపారు.

నుండి వెళ్ళగొడ్తాము. మరియు వారు అవమానితులై ఉండిపోతారు."

قَالَ يٰۤاَيُّهَا الْمَلَؤُا اَيُّكُمْ يَاْتِيْنِيْ بِعَرْشِهَا قَبْلَ اَنْ يَّاْتُوْنِيْ مُسْلِمِيْنَ ﴿38﴾

38. (తరువాత సులైమాన్) ఇలా అన్నాడు: "ఓ నాయకులారా! వారు ముస్లింలై (అల్లాహ్‌కు విధేయులై) రాకముందే, ఆమె సింహాసనాన్ని నా వద్దకు మీలో ఎవరు తేగలరు?"

قَالَ عِفْرِيْتٌ مِّنَ الْجِنِّ اَنَا اٰتِيْكَ بِهٖ قَبْلَ اَنْ تَقُوْمَ مِنْ مَّقَامِكَ ۚ وَاِنِّيْ عَلَيْهِ لَقَوِيٌّ اَمِيْنٌ ﴿39﴾

39. జిన్నాతులలో బలిష్ఠుడైన ఒకడు ఇలా అన్నాడు: "నీవు నీ స్థానం నుండి లేవక ముందే నేను దానిని తీసుకువస్తాను. నిశ్చయంగా, నేను ఇలా చేసే బలం గలవాడను, నమ్మదగిన వాడను!"

قَالَ الَّذِيْ عِنْدَهٗ عِلْمٌ مِّنَ الْكِتٰبِ اَنَا اٰتِيْكَ بِهٖ قَبْلَ اَنْ يَّرْتَدَّ اِلَيْكَ طَرْفُكَ ؕ فَلَمَّا رَاٰهُ مُسْتَقِرًّا عِنْدَهٗ قَالَ هٰذَا مِنْ فَضْلِ رَبِّيْ ۖ لِيَبْلُوَنِيْۤ ءَاَشْكُرُ اَمْ اَكْفُرُ ؕ وَمَنْ شَكَرَ فَاِنَّمَا يَشْكُرُ لِنَفْسِهٖ ۚ وَمَنْ كَفَرَ فَاِنَّ رَبِّيْ غَنِيٌّ كَرِيْمٌ ﴿40﴾

40. గ్రంథ జ్ఞానం గల ఒకతను ఇలా అన్నాడు: "నేను కనురెప్పపాటు కాలంలో దానిని నీ వద్దకు తేగలను!" ఆ తరువాత (సులైమాన్) దానిని వాస్తవంగా తన ముందు పెట్టబడి ఉండటాన్ని చూసి ఇలా అన్నాడు: "ఇది నా ప్రభువు అనుగ్రహం. నేను కృతజ్ఞతలు చూపుదునా లేక కృతఘ్నుడ నవుదునా అని పరీక్షించటానికి ఇలా చేయబడింది. కృతజ్ఞతలు తెలిపేవాడు, నిశ్చయంగా తన మేలు కొరకే కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. కాని ఎవడైనా కృతఘ్నతకు పాల్పడితే, నిశ్చయంగా, నా ప్రభువు స్వయం సమృద్ధుడు, పరమదాత [18] (అని తెలుసుకోవాలి)."

---

18) **అల్-కరీము (43)**: ***Generous*, ఔదార్యుడు, పరమదాత, *The Most Noble*, గౌరవనీయుడు,** The Most Honourable, ఆదరణీయుడు, ***Glorious*, మహిమాన్వితుడు,** దాతృత్వుడు, దానశీలుడు, దివ్యుడు (82:6, 96:3,) ఈ శబ్దము అల్లాహ్ (సు.త.)కే గాక, దివ్య ఖుర్ఆన్ కొరకు గూడా వాడబడింది, **అల్-మజీద్ (49)** మాదిరిగా. **అల్-ఇక్రామ్**: కొరకు చూ. 55:27, 78.

41. (సులైమాన్) అన్నాడు:"ఆమె గుర్తించ లేకుండా ఆమె సింహాసనపు రూపాన్ని మార్చివేయండి. మనం చూద్దాం! (తన సింహాసనాన్ని గుర్తు పట్టడంలో) ఆమె మార్గదర్శకత్వం పొందుతుందా, లేక మార్గ దర్శకత్వం పొందని వారిలో చేరిపోతుందా?"

قَالَ نَكِّرُوا لَهَا عَرْشَهَا نَنظُرْ أَتَهْتَدِي أَمْ تَكُونُ مِنَ الَّذِينَ لَا يَهْتَدُونَ ﴿٤١﴾

42. ఆ తరువాత ఆమె అక్కడికి రాగానే: "ఏమీ? నీ సింహాసనం ఈ విధంగానే ఉంటుందా?" అని అడగ్గా, ఆమె: "నిశ్చయంగా, ఇది దాని మాదిరిగానే ఉంది!" అని అన్నది. మరియు (సులైమాన్ అన్నాడు): "మనకు ఈమె కంటే ముందు (దివ్య) జ్ఞానం ప్రసాదించబడింది కావున మనం ముస్లింలం (అల్లాహ్‌కు విధేయులం) అయ్యాము!" [19]

فَلَمَّا جَاءَتْ قِيلَ أَهَٰكَذَا عَرْشُكِ ۖ قَالَتْ كَأَنَّهُ هُوَ ۚ وَأُوتِينَا الْعِلْمَ مِن قَبْلِهَا وَكُنَّا مُسْلِمِينَ ﴿٤٢﴾

43. మరియు అల్లాహ్‌ను వదలి ఆమె ఆరాధిస్తున్నది, ఆమెను (ఇస్లాం నుండి) ఆపింది. అందుకే! ఆమె వాస్తవానికి, సత్య-తిరస్కారులలో చేరి ఉండేది.

وَصَدَّهَا مَا كَانَت تَّعْبُدُ مِن دُونِ اللَّهِ ۖ إِنَّهَا كَانَتْ مِن قَوْمٍ كَافِرِينَ ﴿٤٣﴾

44. ఆమెతో: "రాజ గృహంలో ప్రవేశించు!" అని చెప్పగా! ఆమె దానిని చూసి, అదొక నీటి కొలనని భావించి (తన వస్త్రాలను) పైకెత్తగా ఆమె పిక్కలు కనబడ్డాయి. అప్పుడు (సులైమాన్): "ఇది గాజులతో నిర్మించబడిన నున్నని నేల మాత్రమే!" అని అన్నాడు. (రాణి) అన్నది: "ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. మరియు నేను సులైమాన్‌తో పాటు సర్వలోకాల ప్రభువైన, అల్లాహ్‌కు విధేయతను (ఇస్లాంను) స్వీకరిస్తున్నాను." [20]

قِيلَ لَهَا ادْخُلِي الصَّرْحَ ۖ فَلَمَّا رَأَتْهُ حَسِبَتْهُ لُجَّةً وَكَشَفَتْ عَن سَاقَيْهَا ۚ قَالَ إِنَّهُ صَرْحٌ مُّمَرَّدٌ مِّن قَوَارِيرَ ۗ قَالَتْ رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي وَأَسْلَمْتُ مَعَ سُلَيْمَانَ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٤٤﴾

---

19) ఇది సులైమాన్ ('అ.స.) వాక్యమని ఇబ్నె-కసీ'ర్ మరియు షౌకానిగారి అభిప్రాయం.

20) ఇస్లాం స్వీకరించిన తరువాత బిల్ఖీస్ వివాహం సులైమాన్ ('అ.స.)తో అయిందా లేదా అనే విషయం ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో పేర్కొనబడలేదు.

وَلَقَدْ اَرْسَلْنَاۤ اِلٰى ثَمُوْدَ اَخَاهُمْ
صٰلِحًا اَنِ اعْبُدُوا اللّٰهَ فَاِذَا هُمْ
فَرِيْقٰنِ يَخْتَصِمُوْنَ ﴿45﴾

45. మరియు వాస్తవంగా! మేము స'మూద్ జాతి వారి వద్దకు వారి సోదరుడైన 'సాలి'హ్‌ను: "మీరు అల్లాహ్‌నే ఆరాధించండి."[21] అని సందేశం పంపాము. కాని వారు రెండు వర్గాలుగా చీలిపోయి పరస్పరం పోట్లాడుకో సాగారు.

قَالَ يٰقَوْمِ لِمَ تَسْتَعْجِلُوْنَ
بِالسَّيِّئَةِ قَبْلَ الْحَسَنَةِ ۚ لَوْلَا
تَسْتَغْفِرُوْنَ اللّٰهَ لَعَلَّكُمْ
تُرْحَمُوْنَ ﴿46﴾

46. ('సాలి'హ్) అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! మీరు సుస్థితికి ముందు దుస్థితి కొరకు ఎందుకు తొందరపెడుతున్నారు? మీరు అల్లాహ్ ను మీ తప్పులను క్షమించమని ఎందుకు వేడుకోరు? తద్వారా మీరు కరుణించబడవచ్చు కదా!"

قَالُوا اطَّيَّرْنَا بِكَ وَبِمَنْ مَّعَكَ ؕ
قَالَ طٰٓئِرُكُمْ عِنْدَ اللّٰهِ بَلْ اَنْتُمْ
قَوْمٌ تُفْتَنُوْنَ ﴿47﴾

47. వారన్నారు: "మేము నిన్నూ మరియు నీ అనుచరులను అపశకునపు సూచనలుగా పరిగణిస్తున్నాము!" ('సాలి'హ్) అన్నాడు: "మీ శకునం అల్లాహ్ వద్ద ఉంది. వాస్తవానికి, మీరు పరీక్షించబడుతున్నారు!" [22]

وَكَانَ فِى الْمَدِيْنَةِ تِسْعَةُ رَهْطٍ
يُّفْسِدُوْنَ فِى الْاَرْضِ وَلَا
يُصْلِحُوْنَ ﴿48﴾

48. మరియు ఆ నగరంలో తొమ్మిది మంది ఉండే వారు. వారు భూమిలో కల్లోలం రేకెత్తిస్తూ ఉండేవారు. మరియు ఎలాంటి సంస్కరణ చేసేవారు కాదు.

قَالُوْا تَقَاسَمُوْا بِاللّٰهِ لَنُبَيِّتَنَّهٗ
وَاَهْلَهٗ ثُمَّ لَنَقُوْلَنَّ لِوَلِيِّهٖ مَا
شَهِدْنَا مَهْلِكَ اَهْلِهٖ وَاِنَّا
لَصٰدِقُوْنَ ﴿49﴾

49. వారు పరస్పరం ఇలా అనుకున్నారు: "అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇలా ప్రతిజ్ఞ చేయండి.[23] మనం అతనిపై మరియు అతనితో పాటు ఉన్న వారిపై రాత్రివేళ దాడి చేద్దాము. తరువాత అతని వారసులతో: 'మీ సంబంధీకులను వధించింది మేము చూడనే

---

21) 'సాలి'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 7:73.
22) చూడండి,17:13.
23) అల్లాహ్ (సు.త.) పై ప్రమాణం అంటే స'మూద్ జాతివారు అల్లాహ్ (సు.త.) ను విశ్వసించే వారు. కాని వారు పాటించే మతం వారిని ఏకైక ఆరాధ్యుడైన (అల్లాహుత'ఆలా) ఆరాధన నుండి తొలగించింది. (చూడండి,7:73).

లేదు. మేము నిశ్చయంగా సత్యం పలుకుతున్నాము.' " అని అందాము.

50. మరియు ఈ విధంగా, వారు పన్నాగం పన్నారు మరియు మేము కూడా ఒక పన్నాగం పన్నాము. కాని వారికది తెలియదు.

وَمَكَرُوۡا مَكۡرًا وَّمَكَرۡنَا مَكۡرًا وَّهُمۡ لَا يَشۡعُرُوۡنَ ﴿50﴾

51. ఇక చూడండి! వారి పన్నాగపు పర్యవసానం ఏమయిందో! వాస్తవానికి మేము వారిని మరియు వారి వంశం వారినందరినీ సర్వనాశనం చేశాము.

فَانۡظُرۡ كَيۡفَ كَانَ عَاقِبَةُ مَكۡرِهِمۡ ۙ اَنَّا دَمَّرۡنٰهُمۡ وَقَوۡمَهُمۡ اَجۡمَعِيۡنَ ﴿51﴾

52. అవిగో వారి గృహాలు! వారు చేసిన దుర్మార్గాలకు అవి ఎలా పాడుపడి పోయాయో చూడండి. నిశ్చయంగా ఇందులో తెలుసుకునే వారికి గొప్ప సూచన ఉంది.

فَتِلۡكَ بُيُوۡتُهُمۡ خَاوِيَةًۢ بِمَا ظَلَمُوۡا ؕ اِنَّ فِىۡ ذٰلِكَ لَاٰيَةً لِّقَوۡمٍ يَّعۡلَمُوۡنَ ﴿52﴾

53. మరియు ఎవరైతే విశ్వసించారో, మరియు దైవభీతి కలిగి ఉంటారో వారిని మేము కాపాడాము.

وَاَنۡجَيۡنَا الَّذِيۡنَ اٰمَنُوۡا وَكَانُوۡا يَتَّقُوۡنَ ﴿53﴾

54. మరియు లూ'త్‌ను (జ్ఞాపకం చేసుకోండి)! అతను తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీరు బహిరంగంగా అశ్లీల కార్యాలు చేస్తారా?" [24]

وَلُوۡطًا اِذۡ قَالَ لِقَوۡمِهٖۤ اَتَاۡتُوۡنَ الۡفَاحِشَةَ وَاَنۡتُمۡ تُبۡصِرُوۡنَ ﴿54﴾

55. "వాస్తవానికి, మీరు స్త్రీలను వదలి కామ వాంఛతో పురుషుల వద్దకు, పోతున్నారు? వాస్తవానికి, మీరు వట్టి మూర్ఖులుగా ప్రవర్తిస్తున్నారు!"

اَئِنَّكُمۡ لَتَاۡتُوۡنَ الرِّجَالَ شَهۡوَةً مِّنۡ دُوۡنِ النِّسَآءِ ؕ بَلۡ اَنۡتُمۡ قَوۡمٌ تَجۡهَلُوۡنَ ﴿55﴾

56. (*) కాని, అతని జాతి వారి జవాబు కేవలం ఇలాగే ఉండింది. వారు అన్నారు: "లూ'త్ పరివారాన్ని మీ నగరం నుండి వెళ్ళగొట్టండి. నిశ్చయంగా, వారు మహా పవిత్రులుగా చలామణి కాగోరుతున్నారు."[25]

فَمَا كَانَ جَوَابَ قَوۡمِهٖۤ اِلَّاۤ اَنۡ قَالُوۡۤا اَخۡرِجُوۡۤا اٰلَ لُوۡطٍ مِّنۡ قَرۡيَتِكُمۡ ۚ اِنَّهُمۡ اُنَاسٌ يَّتَطَهَّرُوۡنَ ﴿56﴾

---

24) లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 7:80-84, 11:69-83, 26:160-173.
25) చూడండి, 7:82.

فَاَنْجَيْنٰهُ وَاَهْلَهٗۤ اِلَّا امْرَاَتَهٗ ۫ قَدَّرْنٰهَا مِنَ الْغٰبِرِيْنَ ﴿57﴾

57. ఆ పిదప మేము అతనిని మరియు అతని ఇంటివారిని రక్షించాము – అతని భార్య తప్ప – ఆమె వెనుక ఉండిపోయిన వారిలో చేరిపోతుందని మేము ముందే నిర్ధారించాము. [26]

وَاَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا ۚ فَسَآءَ مَطَرُ الْمُنْذَرِيْنَ ﴿58﴾

58. మరియు వారిపై ఒక వర్షాన్ని కురిపించాము. అది, (ముందు) హెచ్చరించబడిన వారిపై (కురిపించబడ్డ) అతి భయంకరమైన వర్షం.[27]

قُلِ الْحَمْدُ لِلّٰهِ وَسَلٰمٌ عَلٰى عِبَادِهِ الَّذِيْنَ اصْطَفٰى ؕ ءٰۤاللّٰهُ خَيْرٌ اَمَّا يُشْرِكُوْنَ ﴿59﴾

59. (ఓ ము'హమ్మద్!) ఇలా అను: "సర్వ స్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే. ఆయన ఎన్నుకున్న, ఆయన దాసులకు శాంతి కలుగు గాక (సలాం)! ఏమీ? అల్లాహ్ శ్రేష్ఠుడా? లేక వారు ఆయనకు సాటికల్పించే భాగస్వాములా?"

----

26) చూడండి, 7:83,11:81 మరియు 66:10.
27) చూడండి, 26:173.